## పశ్చాత్తాప ప్రార్థన

**ఓం పరబ్రహ్మ - పరమాత్మ, యా-యాజ్‌దాన్, లా ఇలాహ్
ఇల్లిల్లాహ్, ఓ గాడ్, ఫాదర్ ఇన్ హెవెన్.**

పరమ దయానిధివగు ఓ ఈశ్వరా!
మా పాపములన్నిటికిని
మేము పశ్చాత్తాప పడుచున్నాము
అసత్యము,
అపవిత్రమును అగు
మా ప్రతి మాటకును,
పశ్చాత్తాప పడుచున్నాము.
పలికి యుండరాని పలికిన
ప్రతి మాటకును,
చేసి యుండరాని చేసిన
ప్రతి చేతకును,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
స్వార్థముచే ప్రేరేపింపబడిన
ప్రతి పనికిని,
ప్రతి మాటకును
ప్రతి తలంపునకు,
ద్వేషముచే ప్రేరేపింపబడిన
ప్రతి పనికిని,
ప్రతి మాటకును
ప్రతి తలంపునకు,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
ముఖ్యంగా,
కామముతో కూడిన
మా ప్రతి తలంపునకు
కామ ప్రేరితమగు
మా ప్రతి చేతకును
పలికిన ప్రతి అనృతమునకు,
సమస్త కపటవర్తనమునకు,
ఆడి తప్పిన
ప్రతి వాగ్దానమునకు,
సమస్త పరనిందలకు,
పరోక్ష నిందలకు,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
ఇంకనూ, ముఖ్యముగా కూడా,
పరులకు నాశన మొనగూర్చిన
మేము చేసిన ప్రతి పనికిని,
ఇతరులకు బాధ కలుగజేసిన
మేమాడిన ప్రతి మాటకును,
చేసిన ప్రతి చేతకును,
ఇతరులకు బాధ కలుగవలెనని
మేము కోరిన ప్రతి కోర్కెకును,
మిక్కిలి పశ్చాత్తాప పడుచున్నాము.
నీ యొక్క అపార దయతో ఓ ఈశ్వరా!
మేము చేసిన
ఈ పాపమలన్నింటికిని
క్షమింప వేడుకొనుచున్నాము.
తలపులలో కాని
మాటలలో కాని
చేతలలో కాని
నీ ఇచ్ఛానుసారము నడుచుకొన జాలక
నిరంతరము విఫలలమగుచున్న
మమ్ములను క్షమింప వేడుకొనుచున్నాము.

Printed and published and owned by Dasika Nirmaladevi printed at Sai Srinivasa Printers, Khairatabad, Hyderabad, published at Koti Meher Centre, Esamia Bazar, Koti, behind Govt. Women's College, Hyderabad.
**Editor: D.Nirmaladevi**

RNI No. APTEL/2002/7310 Postal Concession: R&D/
RNP/789/2006-08, Dt.25-8-2006

# మెహెర్‌బాబా

అవతార్ మెహెర్ బాబాకే అంకితమైన మాసపత్రిక

సంపుటి :7 సంచిక: 4 హైదరాబాద్ జూలై 2008 పేజీలు: 40

వార్షిక సభ్యత్వం : రూ. 100/-

# మెహెరస్థాన్ ధర్మశాల ద్వితీయ వార్షికోత్సవం

మెహెరస్థాన్ ధర్మశాల వార్షికోత్సవం జూలై 27, ఆదివారం ఉ॥ 7.30 నుండి నగర సంకీర్తనతో ఘనంగా జరుపనున్నట్లు కార్యక్రమ నిర్వాహకులు శ్రీ వై.ఎస్.రావు ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెహెరాబాద్, పూనే సెంటర్లనుండి శ్రీమతి& శ్రీ జాల్. పి. దస్తూర్, శ్రీధర్ కేల్కర్, ఎల్.బి.థాడే, ప్రతాప్ ఆహిర్, లతో పాటు అవతారునితో అత్యంత సన్నిహితంగా మెలిగిన శ్రీ కె.కె.శ్రీవాత్సవ, లక్నో, తదితరులు పాల్గొంటున్నట్లు శ్రీ రావు తెలిపారు. సి.వై. చింతామణి (విజయనగరం), డి. శ్రీనివాస రావు (శ్రీకాకుళం) లచే భజన గీతాల ఆలాపన ఉంటుందని, శ్రీ బి. రామక్రిష్ణయ్య కార్యక్రమ నిర్వాహకులుగా వ్యవహరిస్తారని ఆయన అన్నారు.

# గుంటూరు సెంటర్‌లో

అవతార్ మెహెర్‌బాబా గుంటూరు సెంటర్ భవన నిర్మాణంలో స్థానిక సివిల్ ఇంజినీర్ల సూచనల మేరకు ప్రార్థనా హాలు పైకప్పును తగిన రిపేర్ల నిమిత్తం పూర్తిగా తొలగించి పునః నిర్మాణానికి తగిన ఏర్పాట్లు చేయడమైంది. ఈ విషయమై బాబా ప్రేమికులందరూ తగిన విధంగా సహకరించాలని సెంటర్ గౌరవ అధ్యక్షులు శ్రీ బి. రామక్రిష్ణయ్య ఒక ప్రకటనలో కోరారు.

విరాళాలు పంపగోరువారు, K. Kankaiah Plot No:18, Meher Manzil, Seetharam Nagar, NGO'S Colony, Pattabhipuram, **GUNTUR - 522706, Mobile: 9885787719** ఆన్‌లైన్ బ్యాంక్ అకౌంట్‌లో నగదు పంపగోరువారు – ఆంధ్రాబ్యాంక్, గుంటూరు, అకౌంట్ నెం.00047819 కు పంపగలరు.

# Young Adults Sahavas

మెహెర్‌బాబా ప్రేమికులైన యువతీ యువకుల కోసం మెహెరాబాద్‌లో ఒక ప్రత్యేక సహవాస్ 2008 ఆగస్టు 3 నుండి 9 వరకు ఏర్పాటు చేశారు. ప్రధానంగా 19 నుండి 35 సంవత్సరాల వయస్సుగల యువత ఈ కార్యక్రమాల్లో పాల్గొనుటకు అర్హులు.

ఇందుకు సంబంధించిన సమాచారం, దరఖాస్తు ఫారాలకై వెబ్‌సైట్ http://ambppct.org/events/sahavas.php. or e-mail : jessica at mbyas@ambppct.org. సంప్రదించగలరు.





# మెహెర్ సందేశం

జీవితములో సహనం పాటించడమనేది చాలా కష్టం. సహనాన్ని సంపూర్తిగా పాటిస్తే జీవితంలో అన్ని కష్టాలను అధిగమించినట్లే. జీవితంలో మరణం ఒక దుర్భరమైనదైతే, సహనంగా ఉండటం అంతకంటే దుర్భరమైనది. ఎప్పుడైతే “సహనాన్ని పరీక్షింప బడుతుందో అప్పుడా వ్యక్తి సహనం కంటే మరణాన్నే ఆనందంగా భరించవచ్చని అనుకుంటాడు. సహనం జీవితం యొక్క శక్తి. ఇది ఆధ్యాత్మిక శక్తి లేదా మరి అన్నింటికంటే గొప్ప సుగుణమనాలి. సహనం ద్వారా అన్ని జయాపజయాలలో కూడా ఆనందం లభిస్తుంది.!

–మెహెర్‌బాబా

## మనవి

మీ వ్యాసాలు, లేఖలు ఇతర సమాచారం మాకు ప్రతినెల 4వ తేదీ లోపల అందేలా పంపవలసింది. పత్రికను ప్రతినెల 19 లేదా 20వ తేదీలలో పోస్టు చేస్తున్నాం. మీకు 25వ తేదీలోగా పత్రిక మీ ముంగిట ఉంటుంది.

గౌరవ సంపాదకులు
**మల్లాది కృష్ణానంద్**
**99595-53218,**

వ్యవస్థాపకులు:
**దశిక ప్రసాదరావు**
040-65699611
040-64542370

# లోపలి పేజీలలో...

1. సంపాదకీయం 5
2. మెహెరాబాద్‌లో జూలై10 6–10
3. క్రొత్త సిడిలు 11
4. **లక్ష్మీ**కాంత్ థాడే 12–24
5. గాయకులకు గొప్ప అవకాశం 25
6. లార్డ్ మెహెర్ 26–34
7. మా మాటలు 34–35
8. బాటసారులు 36–37
9. మెహెర్‌బాబా శతకము 38
10. జీవిత సభ్యత్వం 39

# భైరమంగళకు పాదయాత్ర

బెంగళూరుకు సమీపంలోని చిక్కబనావారా నుండి భైరమంగళ వరకూ అక్టోబరు 18 ఉదయం 7 గంటలనుండి పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శ్రీ ఎ.ఎన్.రాజగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ పాదయాత్ర అవతారుడు జరిపిన "నవజీవనం" (1949 అక్టోబర్ 16 -1952) పురస్కరించుకుని చికబనావారా నుండి 2008 అక్టోబరు 18 ఉదయం 7 గంటలకు ప్రారంభమై అక్టోబర్ 19 (ఆదివారం) ఉ.11 గంటలకల్లా భైరమంగళకు చేరుకునేలా ఏర్పాటు చేసినట్లు శ్రీ రాజగోపాల్, 9845697738 తెలిపారు. పాదయాత్రలో పాల్గొనగోరువారు అక్టోబరు 17 నాటికి చికబనావారా చేరుకునేలా ప్రయత్నించాలని ఆయన అన్నారు. పాదయాత్ర పొడవునా అవతారుని నామ సంకీర్తనలతో భజనలతో కొనసాగుతుంది. బాబా ప్రేమికులందరూ విశేష సంఖ్యలో వీలు చూసుకుని తప్పక పాల్గొనాలని ప్రతి బాబా సెంటర్‌లో ఈ ప్రకటన చేయాలని ఆయన కోరారు. విచ్చేసే ప్రేమికులందరికీ భోజన బస ఏర్పాట్లు ఉచితంగా చేశామని, మరిన్ని వివరాల కోసం Mohan Rao .P , Flat No.142, 4th Block, Janapriya Nivas Apartments, Heseraghatta Road, Near Chikkabanavara Rly Station, Chikkabanavara, Bangalore- 560 090, Ph: 9986354805, Email: meherpremkutir@gmail.com. సంప్రదించాలని అన్నారు.

# శ్రీకాకుళం సెంటర్ 47వ వార్షికోత్సవం

శ్రీకాకుళం సెంటర్ 47వ వార్షికోత్సవం సందర్భంగా, ఆగష్టు 17 ఆదివారం, ఉదయం 9 నుండి 1.30 వరకూ ప్రత్యేక సహవాస్ ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు శ్రీ రంగ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. కాగా, బాబా ప్రేమికులు శ్రీ.ఎన్.వి.ఎస్. సత్యనారాయణ (హైదరాబాద్) శ్రీ దీవి సుబ్బారావు, (హైదరాబాద్) శ్రీ నారాయణరావు, (రాజమండ్రి) ప్రత్యేక అతిధులుగా, వక్తలుగా హాజరవుతున్నారని రంగప్రసాద్ అన్నారు.

# హెల్ప్‌లైన్

మీరు ఎటువంటి ఫిర్యాదులనైనా అందించాలంటే **శ్రీ యన్. మహేశ్వర్‌రావు -040- 27964050, 9441218841, శ్రీ కె.యస్. ఓం ప్రకాశ్- 94403-65640,** హైదరాబాద్‌లను సంప్రదించగలరు.





సంపాదకీయం

# మౌన భాషణుడు

మెహెర్‌బాబా మౌనావతారుడు. మౌనంలోనే ఆయన ఎన్నో ప్రవచనాలు మానవాళికి అందజేశారు. 1925 జూలై 10 నుండి, ఆయన భౌతిక దేహం (1969 జనవరి 31) వదిలేదాకా- 44 సంవత్సరాలు మెహెర్‌బాబా కఠిన మౌనంలోనే వున్నారు.

చాలా రోజులు - చాలామంది బాబా ప్రేమికులు- మెహెర్‌బాబా భౌతిక దేహత్యాగానికి ముందు ఆయన చేపట్టిన మౌనం విడిచి పెట్టారా? లేదా? అనే మీమాంశపై పెద్దగా చర్చించేవారు. ఇటీవల మెహెర్‌బాబా ట్రస్టు ఛైర్మన్ భావూకల్చూరీ ఒక ప్రకటన చేశారు. భావూజీ బాబా దగ్గర రాత్రిపూట వాచ్‌మెన్‌గా ఉండేవారు. మెహెర్‌బాబా తన భౌతిక దేహం వదిలేందుకు కొద్దిరోజుల ముందు, భావూజీతో బాబా "యాద్‌రఖ్" అని గట్టిగా మాట్లాడారని - అది ఆయన చేసిన మౌనవిరమణయేనని ప్రకటించారు. ఐతే, ఆ సమయంలో భావూజీ ఒక్కరే ఉన్నారా? మిగిలిన వాళ్ళెవరూ బాబా మాటలు వినలేదా? ఇత్యాది ప్రశ్నల్ని పెద్దలు కొందరు లేవనెత్తారు!! వీటికి జవాబులు భావూజీ నుంచి నేరుగా పొందవచ్చునేమో కానీ ఒక్క విషయం మనం గుర్తుంచుకోవాలి!!

మెహెర్‌బాబా తానెప్పుడూ మౌనంగా లేనని పలు సందర్భాల్లో తన ప్రేమికుల్ని హెచ్చరించారు. మీ హృదయాలతో నిరంతరం నేరుగా నేను మాట్లాడుతూనే వున్నానన్నారు. ఈ విషయం మెహెర్‌బాబా ప్రేమికులకు నిత్యం అనుభవపూర్వకమే. హృదయాంతరాల నుండి ఆర్తితో ఆయన్ని పిలిస్తే తప్పక ఆలకిస్తాడని, సరైన జవాబు ఉత్తర క్షణంలోనే లభిస్తుందని బాబా ప్రేమికుల్ని ఎవర్నడిగినా చెప్తారు. ఇది నిజం.

ఇటీవల మౌనదినం జూలై 10వ తేదీ మెహెరాబాద్‌లో ఒకాయన ఇలా చెప్పారు. ఆయన అందరిలా బాబా సమాధి దర్శనం కోసం ఉదయం 8.30 ప్రాంతంలో క్యూలో నిల్చున్నాడు. మౌనదినం కదా! చాలా పవిత్రమైన రోజు. బాబాకు కనీసం పూలదండవేద్దామని ఆయన ఆరాటపడ్డాడు. పూలు అమ్మేవాడు 9 గంటలకు కానీ ఒక దండ దొరకదన్నాడు. జేబునిండా డబ్బులున్నా రూ. 10/- పూలదండ కావలిస్తే సమాధి దగ్గర వెంటనే దొరకదు. క్యూలో నిల్చున్నా ఆతని వ్యధ అంతా పూలదండ గురించే. ఉదయం 9 గంటలు కావస్తోంది. పూలు అమ్మే వానికోసం ఎదురుచూస్తున్నాడు. క్యూ ముందుకు సాగుతోంది. మరో క్షణంలో తానూ బాబా దర్శనార్థం లోనికి ప్రవేశించే అవకాశం లభించబోతోంది. నిరాశతో వున్నాడాయన. ఇంతలో, క్యూలో తన ముందున్న వ్యక్తి లోనికి ప్రవేశించేలోగా, ఆ దరిదాపుల్లోనే వాలంటీర్‌గా ఉన్న ఒక మహిళ, ఒక పెద్ద దండ తెచ్చి ఈ ప్రేమికుని చేతికి యిచ్చింది. బాబాకి ఆ దండని సమర్పించమని కోరిందామె. ఆ సమయంలో ఆ స్త్రీ మూర్తి ఎవరో-ఏమీ తనకు తెలియదన్నాడాయన. మనసెరిగిన వాడు మెహెర్‌బాబా. మౌన భాషణుడాయన.

# మెహెరాబాద్‌లో జూలై 10

**- అన్వేషి**

మెహెర్‌బాబా ప్రేమికులందరికీ జూలై 10 చాలా పవిత్రమైన దినం. ఆ రోజున మెహెర్‌బాబాను ఆరాధించేవారందరూ మౌనంగా వుంటారు. 1925 జూలై 10న మెహెర్‌బాబా మౌనం పాటించడం ప్రారంభించారు. 1969 జనవరి 31న ఆయన తన భౌతిక దేహం త్యాగం చేసేదాకా మెహెర్‌బాబా కఠిన మౌనంలోనే వున్నారు. మెహెర్‌బాబా ఆదేశాల మేరకు, ఆయన ప్రేమికులందరూ ఆయన మౌనం ప్రారంభించిన రోజు జూలై 10న కఠిన మౌనంలో ఉంటారు. 44 సంవత్సరాలు కఠిన మౌనంలో వున్నా మెహెర్‌బాబా తన సంజ్ఞలతో అనేక సందేశాలు, ప్రవచనాలు తన భక్తులకు అందజేశారు.

ప్రపంచం నలుమూలలాఉన్న మెహెర్‌బాబా ప్రేమికులు జూలై 10 నాడు తప్పనిసరిగా వారెక్కడున్నా మౌనం పాటిస్తున్నారు. ఎందరో మన తెలుగు వారు సయితం జూలై 10 కోసం ఎదురు చూస్తుంటారన్నా సత్యదూరం కాదు. ఇటీవల సమాచార వ్యవస్థ మెరుగు కావడంతో అధికశాతం బాబా ప్రేమికులు మెహెర్‌బాబా సమాధి గల మెహెరాబాద్‌కు మౌనదినం నాడు ప్రత్యేకంగా వెళ్తున్నారు. అలా వీలుకాని పక్షంలో ఆయా జిల్లాలో గల వారి వారి మెహెర్‌బాబా సెంటర్‌లలో మౌనదినం కోసం నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. గత రెండు దశాబ్దాలుగా మౌన దినం జూలై 10 కోసం మెహెర్‌బాబా ప్రేమికులు ప్రత్యేకంగా మెహెరాబాద్‌కు వెళ్తున్నారు.

అహ్మద్‌నగర్ జిల్లాకేంద్రం నుండి అహ్మద్‌నగర్ - డోండ్‌కు వెళ్ళేదారిలో, ఆహ్మద్‌నగర్ నుండి ఐదు కి.మీ. దూరంలో మెహెరాబాద్, మెహెర్‌బాబా సమాధి ప్రాంగణం ఉన్నాయి.

### 2008 జూలై 10 – మెహెరాబాద్‌లో మౌన విశేషాలు

మౌన దినం పాటించడానికి విచ్చేసే మెహెర్ ప్రేమికులతో జూలై 8వ తేదీనుంచే మెహెరాబాద్ కళకళలాడింది. ఎక్కడ చూసినా ప్రేమిక జనసందోహంతో నిండివుంది. మెహెరాబాద్‌లో ప్రధాన రహదారికి ఒక ప్రక్కగా విచ్చేసే ప్రేమికుల కోసం బస - వసతి ఏర్పాట్లున్నాయి. దీన్నే దిగువ మెహెరాబాద్ అంటారు. ప్రధాన రహదారి నుంచి





సుమారు అర కిలో మీటరు దూరంలో చిన్న కొండపైన మెహెర్‌బాబా సమాధి ప్రాంగణం వుంది. ఈ ప్రాంతాన్ని ఎగువ మెహెరాబాద్ అని అంటారు. జూలై 8 నుంచి మెహెరాబాద్‌కు విచ్చేసిన బాబా ప్రేమికులు, ఈ దఫా జూలై 12–13 తేదీలు రెండవ శనివారం, ఆదివారం, సెలవుదినాలు కావడంతో ఎక్కువమంది దాదాపు జూలై 13 దాకా బాబా సన్నిధిలోనే గడపారు. ప్రతినెలా 12వ తేదిన సాయంత్రం 6.30 నిముషాలకు మెహెరాబాద్‌లో 'ధుని' వెలిగిస్తారు. ఈ కార్యక్రమాన్ని చూడాలనీ చాలా మంది బాబా ప్రేమికులు తహతహ లాడటం కద్దు. ఈ దఫా మౌనదినం అనంతరం జూలై 12న నిర్వహించిన ధుని కార్యక్రమంలో ఎందరో బాబా ప్రేమికులు పాల్గొన్నారు. పూనే, ముంబాయిలనుండి ప్రత్యేక వాహనాల్లో విశేష సంఖ్యలో ధుని కార్యక్రమానికి హాజరయ్యారు.

కాగా, జూలై 10 మౌన దినం నాడు బాబా సమాధి ప్రాంగణం, బాబా ప్రేమికులు విడిది చేసిన ప్రాంతమంతా నిశ్శబ్దంగా దైవీచింతనతో అలరారింది. అందరూ మౌనంగా అవతారుని నామం జపించడం అగుపించింది. నిత్యం రణ గొణ ధ్వనుల మధ్య, అత్యంత బిజీగా వుండే వారందరికీ మెహెరాబాద్ ప్రశాంత వాతావరణం ఎంతో హాయినిచ్చింది. సుమారు రెండు వేల మంది బాబా ప్రేమికులు, మౌన దినం రోజున మెహెరాబాద్ సమాధిని దర్శించుకున్నారు. సి-డి హాస్టలు, క్రొత్తగా నిర్మించిన ఇతర

వసతి ప్రాంగణాలలో సుమారు 1900 మంది దూరప్రాంతాల వారు సమోదయ్యారు. సి-డి హాస్టల్సులో ఉన్న 1300 మంది ప్రేమికులకు భోజన ఏర్పాట్లు విషయంలో విసుగు-విరామం లేకుండా మచిలీపట్నం బాబా ప్రేమికులు శ్రీ తాడేపల్లి బసవయ్యగారి కుటుంబీకులు విశేష సేవలందించారు.

ఎగువ మెహెరాబాద్ సమాధి ప్రాంగణం అవతారుని చల్లని దయతో, ప్రేమతో నిండివుందనిపించింది. వాతావరణం కూడా ఎంతో చల్లగా వుంది. సాయంత్రం వేళ చల్లని గాలులతో, పచ్చని మొక్కలు- వృక్షాలతో, నిశ్శబ్దంగా, అడపాదడపా పడుతున్న చిరుజల్లులతో ఎంతో హాయిగా వుంది. తల్లి ఒడిని మరిపించేలా వుందని- ఎవరి మటుకు వారు తృప్తి పడ్డారు. అందుకే కదా- ఎంతో శ్రమకోర్చి ఇంత దూరం వచ్చేదని- వారి వారి మనస్సులను సమాధాన పరుచుకున్నారు. పలు ప్రాంతాలనుంచి విచ్చేసిన మిత్రులందరితో ఆ ప్రశాంత వాతావరణంలో అందరూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఉదయం 7 గంటలకు, తిరిగి సాయంత్రం 7 గంటలకు ముందు, సుమారు ఒకటి రెండు గంటల మందు బాబా సమాధి ప్రాంగణం బాబా ప్రేమికులతో కిట కిటలాడింది. పెద్దలు- పిన్నలు క్యూల్లో నిల్చుని బాబాను దర్శించుకున్నారు. జూలై 10వ తేదీన ఉదయం దిగువ మెహెర్‌బాద్‌లోని ఎ- హాస్టలులో అవతార్ మెహెర్‌బాబా ఆంధ్రా పర్యటన విశేషాలపై- ఒక ప్రత్యేక ఫిల్ము ప్రదర్శించారు. ఈ చిత్రంలో మండలి సభ్యులు ఏరుచ్, భావూజీ, బాలనాటులతో పాటు మెహెరాబాద్‌లో స్థిరనివాసం ఏర్పరుచుకున్న ఖిలాస్‌పూర్ -వాద్రేవు రామారావుల వ్యాఖ్యానంలతోపాటు అవతారుని ఆంధ్ర పర్యటనలో ఆనాటి వారి మధురస్మృతులు మండలి సభ్యులు వివరించారు. తిరిగి అదేరోజు సాయంత్రం 4.30 నిముషాలకు 'అవతారుని విశ్వసందేశం' పై చలన చిత్రాన్ని ప్రదర్శించారు. మెహెర్‌బాబా 1958 జూలై 10న మెహెరాబాద్‌లో ఈ సందేశం ఇచ్చారు. బాబా విశ్వసందేశం ఇచ్చి 50 సంవత్సరాలు నిండిన సందర్భంగా ఈ చలన చిత్రాన్ని ప్రదర్శిస్తున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. విశ్వ సందేశం ప్రతులను తెలగు-ఇంగ్లీషు- హిందీలలో బాబా ప్రేమికులందరికీ ఉచితంగా పంపిణీ చేశారు. ఆనాడు మెహెర్‌బాబా ప్రత్యేకంగా తన ప్రేమికులు 200 మందిని మెహెరాబాద్‌కు ఆహ్వానించారు. తానిచ్చిన ఈ విశ్వసందేశాన్ని విశ్వమంతా వ్యాపింపజేయమని బాబా ఆదేశించారు. ఈనాటి నా అవతార రూపం - ఈ యుగంలో ఆఖరిది. గత అవతార కాలాలలో కన్నా ఘనమైనదని- ఈ సందర్భంగా మెహెర్‌బాబా ప్రకటించారు.

మౌనదినం కోసం శ్రీకాకుళం విజయనగరం, విశాఖపట్నం, ఉభయ గోదావరి జిల్లాలతో పాటు కృష్ణ, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, హైదరాబాద్- తెలంగాణా జిల్లాలవారు అందరూ పెద్ద సంఖ్యలో వచ్చారు. నిజామాబాద్, మెదక్ జిల్లాలనుంచి





అలాగే, కరీంనగర్ జిల్లానుంచి ఒక ప్రత్యేక బస్‌లో సుమారు 50 మంది ప్రేమికులు శ్రీ ఎన్. కిషన్‌రావ్ నేతృత్వంలో హాజరయ్యారు. కర్నాటక, మహారాష్ట్ర- ఉత్తరాది రాష్ట్రాలనుంచి ప్రేమికులు ప్రత్యేకంగా హాజరయ్యారు.

## చలివేంద్రాలు

ఐతే, దిగువ- ఎగువ మెహెరాబాద్‌లలో, బాబా ప్రేమికులకోసం ఏర్పాటు చేసిన చలివేంద్రాల స్థానంలో రక్షిత మంచినీటి ఏర్పాట్లు, వాటర్ ఫిల్టర్లు అత్యవసరమని బాబా ప్రేమికులు అధిక సంఖ్యలో భావిస్తున్నారు.

ఆధునికంగా, అత్యల్పధరలకు అందుబాటులో ఎన్నో రకాల వాటర్ ఫిల్టర్లు లభిస్తున్న వేళలో, ఇంకా మట్టి కుండలు,- సీవండి లోటాలు వాడకం ఏమిటని తమ ఆక్షేపణ,ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడికి విచ్చేసే వయస్సురీత్యా పెద్ద వాళ్ళకు వాటర్ ఫిల్టర్లు తక్షణావసరమని తెలుగు బాబా ప్రేమికులు ట్రస్టు సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## సమాధి సేవ

ప్రతిరోజు ఉదయం 6 నుండి 6.45 వరకు బాబా సమాధి లోపల ఎంతో ప్రేమ, భక్తి శ్రద్ధలతో బాబా ప్రేమికులు శుభ్రం చేస్తుంటారు. ఇది ఒక సేవగా భావిస్తారు. ఆ

సమయంలో సమాధి ప్రాంగణంలో ఎవరైనా ప్రేమికులు వుంటే వారికీ ఈ అవకాశాన్ని నిర్వాహకులు ఇస్తారు. ముఖ్యంగా మౌనదినం, యితర పండుగలు, సెలవురోజులలో విచ్చేసే ప్రేమికుల సంఖ్య కొద్దిగా ఎక్కువగానే వుంటుంది. బాబా సమాధిలోపల ఉదయాన్నే శుభ్రం చేయడాన్ని ఎంతో పవిత్రంగానూ, బాబా ఇచ్చిన అవకాశం, అదృష్టంగా భావించడం కద్దు. ఐతే ఈ దఫా ఉదయం 6 గంటలకంటే ముందుగా ఈ సేవా కార్యక్రమానికై ఉదయం 5.30 నుండి వేచివున్న ప్రేమికులకు భాషాబేధం అడ్డువచ్చింది. బాబా సమాధి లోపల శుభ్రం చేయాలంటే ఆయా వ్యక్తులకు హిందీ భాష తప్పనిసరిగా వచ్చి వుండాలి. లేదా కనీసం హిందీలో మాట్లాడేవారి భాష అర్థం చేసుకునే శక్తయినా వారికి ఉండాలని ఉదయంపూట సమాధి లోపల పరిశుభ్రత బాధ్యత చూసే శ్రీమతి డాలీ దస్తూరి కఠిన ఆంక్షలు విధించడంతో తెలుగువారు తెల్లమొగం వేశారు. ఆమె ఇచ్చే ఆదేశాలు తెలుగు వారు తు.చ. తప్పక అమలుచేయడంలో భాష అడ్డువస్తోందని ఆమె అన్నారు.

హత విధీ!!

ఇదిలావుంటే జూలై 12,13 తేదీల నుంచి బాబా ప్రేమికులు మెహెరుడ్ని హృదయం నిండా నింపుకుని తిరిగి త్వరలో మెహెరాబాద్ రావాలని కోరుకుంటూ సెలవ్ తీసుకున్నారు.

ఈ నాలుగు రోజులలో ఒక రోజున అహ్మద్‌నగర్ ట్రస్టు ఆఫీసుకు, మరో రోజున మెహెరాజాద్ - బాబా నివాస స్థలంకు ట్రస్టువారు ప్రత్యేక బస్సులు ఏర్పాటుచేశారు. ట్రస్టు ఛైర్మన్ భావూజీ ఈ దఫా బాబా ప్రేమికులకు అందుబాటులో లేరు. ఆయన విదేశీ పర్యటనలో వున్నారు. ●

# ప్రవచనాలు

మెహెర్‌బాబా ప్రవచనాలు (DISCOURSES) వ్యావహారిక తెలుగులో - అందరికీ అర్థమయ్యే రీతిలో అనువదించి పంపగోరే రచయితలను సాదరంగా హ్వానిస్తున్నాం!!

ప్రధానంగా, అవతార్ మెహెర్‌బాబా స్వయంగా రాసిన (DISCOURSES) గ్రంథంలోని ఈ క్రింది 8 అంసాలపై ఏదేని ఒకటి లేదా రెండు అంశాలపై భావం చెదరని స్వేచ్ఛాను వాదాన్ని మెహెర్‌బాబా పాఠకులకు అందజేయవల్సిందిగా కోర్తున్నాం!!





# క్రొత్త సిడిలు

జూలై 9న, మెహెరాబాద్‌లో మూడు క్రొత్త సి.డిలు విడుదల చేశారు. బెంగళూరుకు చెందిన బాబా ప్రేమికురాలు శ్రీమతి గీతా జయరాం ఈ సిడిలను రూపొందించారు. సిడిల రూపకల్పనలో ఒక మంచి ఉద్దేశ్యం వుంది. అదేమంటే, భైరమంగళలోని మెహెర్‌బాబా విశ్వ ఆధ్యాత్మిక కేంద్రంలో క్రొత్తగా చేపట్టిన నిర్మాణపు పనులు నత్తనడకన సాగుతున్నాయి. నిధుల కొరత ప్రధాన సమస్య అని అందరికీ తెలుసు.

కాగా, ఈ మూడు సిడిలపై వచ్చే నగదు మొత్తాన్ని భైరమంగళకు అప్పజెప్తానని గీతా జయరాం అన్నారు. మూడు క్యాసెట్ల ధర 250/-గా నిర్ణయించారు.

**క్యాసెట్లు అద్భుతంగా వున్నాయి.**

నూతన సిడిలు ఆధునికతను సంతరించుకున్నాయి. రికార్డింగ్ బహు చక్కగా వుంది. సిడిలలో నిక్షిప్తమైన పాటలతో పాటు వీనుల విందైన వాయిద్య సహకారం కడు రమ్యంగా వినపడుతోంది. పాటలలో అవతారుని ప్రవచనాలు సరళ సాహిత్యంతో ఆకట్టుకునేలా వుంది. గీతాలు మృధు మధురంగా వున్నాయి. రమేష్ చడగ (బెంగుళూరు) చక్కగా గానం చేశారు. సిడిలలో ప్రధానంగా **"హూమా"** పేరుతో మెహెర్‌బాబా రాసిన ఘజల్స్- శ్రోతల మనస్సులో ప్రతిధ్వనించేలా వున్నాయి. రెండవ సి.డి.లో శ్రీకాకుళం సెంటర్‌కు చెందిన గాయకులు శ్రీనివాస్‌రావు రాసిన గీతాలపన జరిగింది. మూడవ సిడిలో మెహెర్ నామస్మరణ మధురంగా గానం చేశారు. బాబా నామం నిత్యం స్మరణకు వీలుగా నామ స్మరణ సిడిని రూపొందించామని గీతాజయరాం అన్నారు.

సిడిలను డూప్లికేట్ చేయించవద్దని- అవతారుని కార్యక్రమంగా నిజాయితీతో సిడిలను కొనుగోలు చేసి భైరమంగళ ప్రాజెక్టు పూర్తికావడానికి సహకరించమని బాబా ప్రేమికులందరిని పేరు పేరున విజ్ఞప్తి చేస్తున్నానని ఆమె అన్నారు. ఈ 3 సిడిలు ప్రతి ఇంట్లోనూ ఉండి తీరాల్సిందే. రాష్ట్రంలో హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం తదితర బాబా సెంటర్‌లలో సిడిలు లభ్యమవుతున్నాయి. మరిన్ని వివరాలకు

V.B. Geeta Jayaram, 718-A, 5th Cross, "A" block, Vinayakanagar, Konena Agrahara, H.A.L.Post., Bangalore- 560017, Karnataka. Ph: 080 25221118, email : vbgeeta@gmail.com సంప్రదించగలరు

# లక్ష్మీకాంత్ థాడే

–మల్లాది కృష్ణానంద్

**లక్ష్మీ**కాంత్ థాడే!!

ఇదీ ఆయన పేరు. కానీ అందరూ– వ్యావహారికంలో **'థాడే'** అని గౌరవంగా పిలుస్తుంటారు. థాడే అనేది ఆయన ఇంటి పేరు కావచ్చు. ఆ పేరు మీదనే ఆయన చాలా మందికి చాలా బాగా పరిచయం.

మెహెరాబాద్ అమరతిథి కార్యక్రమ నిర్వహణలో ప్రధాన సంధానకర్తగా 'థాడే'ని అమరతిథి వేదికపై చాలామంది బాబా ప్రేమికులు చూసుంటారు.

ఐతే, ఎటొచ్చీ ఆయన గురించి, ఆయన బాబా పరిధిలోకి ఎలా ప్రవేశించారనే విషయమే తెలుగువారికి ముఖ్యంగా పరిచయం తక్కువ.

అమరతిథి మూడ్రోజుల్లో తన చేతి గడియారంకేసి చూసుకుంటూ అనేక కార్యక్రమాల్ని టైం ప్రకారం ఠంచన్‌గా నడిపించే థాడేజీ చూడ్డానికి బహు కరుకుగా అగుపిస్తారు.

ఏడు పదుల వయస్సు దాటినా, థాడేజీ కోటు,సూటు, టై కట్టుకుని ఖంగుమనే గళంతో గంభీరంగా, మరొకరి చొరబాటు లేకుండా అమరతిథి కార్యక్రమాన్ని గత మూడున్నర దశాబ్దాలుగా ఎంతో హుందాగా నిర్వహిస్తున్నారు.

1947 ప్రాంతంలోనే అవతార్ మెహెర్‌బాబా గురించి ఆనోట ఈనోట విని, మెహెరాబాద్‌లో తమ ఇష్ట దైవాన్ని దర్శించుకుని, ఆయన ప్రేమ ప్రవచనాలను ఆచరిస్తూ, నలుదిశలా ప్రసరింపజేయడానికి తన వంతు కృషి చేస్తున్నారాయన.

థాడే మహారాష్ట్ర ప్రభుత్వంలో సాంఘిక సంక్షేమ శాఖలో ఉన్నతాధికారిగా పదవీ విరమణ చేశారు. ప్రస్తుతం పూనేలో స్థిరపడ్డారు.

అవతారుని సన్నిధిలో ఎన్నోమార్లు మరెన్నోవిధాల ఆయన ప్రవచనాలు – ఆదేశాలు అందుకున్న లక్ష్మీకాంత్ థాడే ఇటీవల హైదరాబాద్ వచ్చినప్పుడు, జూబ్లిహిల్స్ కేంద్రంలో ఆయన్ని కల్సి, బాబా సన్నిధిలో ఆయన అనుభవాలు గురించి మెహెర్‌బాబా పాఠకులకు తెలియజేయవల్సిందిగా కోరాం.

ఏమాత్రం తడుముకోకుండా– ఏకధాటిగా సుమారు రెండున్నర గంటల పాటు చెప్పిన విషయాలన్నింటినీ యథాతథంగా ఆయన మాటల్లోనే మీ ముందుంచే ప్రయత్నం చేస్తున్నాము. దయచేసి పరిశీలించండి!! స్పందించండి!! ●●●





మా స్వగ్రామం బెల్గాం.

ప్రస్తుతం కర్నాటక రాష్ట్రంలో వుంది.

1947 ప్రాంతంలో నా గ్రాడ్యుయేషన్ పూర్తయ్యాక, ఉద్యోగాన్వేషణలో పూనే నగరానికి వెళ్ళాను. అప్పటికి మనకి స్వాతంత్ర్యం రాలేదు. బ్రిటీషు ప్రభుత్వంలోనే సాంఘిక సంక్షేమశాఖ డైరక్టర్‌గారి ఆఫీసులో జూనియర్ క్లర్క్‌గా ఉద్యోగం వచ్చింది.

ఆ మాదిరిగా 1947లో బెల్గాం నుంచి పూనేకు నా అడ్రస్సు మారింది.

ఆ రోజుల్లోనేను చేరిన సాంఘిక సంక్షేమ శాఖ డైరక్టర్‌గారి పి.ఏ. (పర్సనల్ అసిస్టెంట్)గా బాబా ప్రేమికులు రాంచంద్రరావ్ గాడేకర్ పనిచేస్తున్నారు.

నాకు చిన్నతనం నుంచీ ఆధ్యాత్మిక చింతన ఉండేది. కాలేజీలో చదువుకునే రోజుల్లో థియోసాఫికల్ సొసైటీలో సభ్యునిగా వున్నాను. నేను పూనేకు చేరగానే కూడా నగరంలో థియోసాఫికల్ లాడ్జి ఎక్కడుందా అని వెదికి పట్టుకున్నాను. పూనేలో ఆ థియోసాఫికల్ సొసైటీ కార్యక్రమాలకు క్రమం తప్పకుండా హాజరవుతుండేవాడ్ని.

అలా వెళ్తున్నప్పుడు ఒక రోజున రాంచంద్ర గాడేకర్ మా సొసైటీలో మెహెర్‌బాబా గురించి ఉపన్యసిస్తున్నారు.

ఆ రోజుల్లో గాడేకర్ నాకు ఆఫీసులో బాస్.

ఆయన పర్యవేక్షణలోనే నేను పనిచేస్తుండేవాణ్ణి. ఆయన ప్రసంగం పూర్తయ్యాక నా దగ్గరగా వచ్చి– "నా ఉపన్యాసం ఎలా వుందని" అడిగారు.

'నేను చాలా బాగుందన్నాను.' వున్నమాటే చెప్పాను.

అవతార్ మెహెర్‌బాబా ఈ యుగావతారుడు. సాక్షాత్తూ భగవంతుడాయన" అని గాడేకర్ తన ప్రసంగంలో చెప్పారు. పలు విదేశాల్లో ఆయన పదమూడు సార్లు పర్యటించారన్నారు. అనేక దఫాలు ఏకాంతవాసంలో బాబా ఉన్నారని, ఇలా అవతార్ మెహెర్‌బాబా గురించి– గాడేకర్ తన ప్రసంగంలో చెప్పారు.

ఈ మాదిరిగా, నా బాస్ నోటి వెంట – తొలిసారిగా– మెహెర్‌బాబా నామం– ఆ పేరు, నేను విన్నాను.

ఆ తర్వాత ఎందుకో తెలియదు గానీ, మెహెర్‌బాబా ఎవరు? ఎక్కడ వుంటారు? ఎలాగ ఆయన్ని కలవాలి? ఇలా అనేక ప్రశ్నలు నన్ను సతమతం చేశాయి. ఎలాగైనా సరే ఒకసారి మెహెర్‌బాబాని స్వయంగా కలవాలని, ఆయన్ని దర్శించుకోవాలనే కోరిక నాలో నాకు తెలియకుండానే ఉధృతమైంది.

ఇదిలా వుంటే సుమారు రెండు నెలలు గడిచిపోయాయి. ఈ మధ్యలో మెహెర్‌బాబా ప్రేమికుడు ఆయనకు చాలా సన్నిహితుడైన అబ్దుల్ ఘనీ మున్సిఫ్ థియోసాఫికల్ సొసైటీకి వచ్చారు. ఎందరో పెద్దల ఎదుట ఆయన బాబా గురించి ప్రసంగించారు. ఆరోజున రిటైర్డు జడ్జీలు, జిల్లా కలెక్టర్లు – మరి ఇతర పెద్దలు చాలామంది హాజరయ్యారు.

అవతార్ మెహెర్‌బాబా ఈ కలియుగావతారుడని – చాలా గట్టిగా– సాధికారికంగా – అందరి ఎదుట చెప్పాడాయన. గత అవతారాలకాలంలో మెహెర్‌బాబా శ్రీరామునిగా, శ్రీకృష్ణుడు, జీసస్, మహ్మద్‌గా అవతరించాడనీ పేర్కొన్నాడు. మెహెర్‌బాబాను తొలిసారిగా చూసిన సద్గురు సాయిబాబా ఈయన్ని 'పర్వద్విగార్' అని ప్రస్తుతించాడు. ఉపాసనీ మహారాజ్ మెహెర్‌బాబాను 'ఆదిశక్తి' – 'అవతారుడవు' అని ప్రకటించారు. తన శిష్యుల్ని ఎందర్నో మెహెర్‌బాబాతో వుండమని ఉపాసనీ ఆదేశించాడని– ఘనీ తన ప్రసంగంలో అన్నారు. పూనేలో వుండే హజ్రత్ బాబాజాన్ ప్రతి ఒక్కరూ నీ నామం జపించే రోజు త్వరలో వస్తుందన్నారని ఘనీజీ అన్నారు.

ఈ మాదిరిగా సాగిన అబ్దుల్ ఘనీ ప్రసంగం నా మనస్సుపై చెరగని ముద్ర వేశింది. ఆయన ప్రసంగం మాలో చాలా మందిని ప్రభావితం చేశింది. నన్నెంతగానో ఆకర్షించిందని చెప్పొచ్చు– ఆ ప్రసంగం పూర్తయ్యాక నాకు బాబా దర్శనం ఇచ్చేలా చూడాల్సిందని ఘనీ గార్ని అడిగాను.

మెహెర్‌బాబా తన విశ్వ ఆధ్యాత్మిక కార్యక్రమంలో భాగంగా తరచు పర్యటనలలో వుంటారు. ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఆయన మమ్మల్ని ఎప్పుడు– ఎక్కడకు రమ్మని పిలిస్తే మేం అక్కడకు ఆయన వున్నచోటికి వెళ్తుంటామని చెప్పారు.

మీరే నేరుగా ఆయనికి ఒక లేఖరాసి, ముందుగా అనుమతి పొందదని– ఘనీజీ





మాకు సలహా ఇచ్చారు.

ఆ తర్వాత ఒక రోజున, 1948 జూన్ ఒకటో తేదీన– మీరూ – మీ బృందంలోని సభ్యులు– మిత్రులు ఉదయంపూట మెహెరాబాద్ లోని మండలి హాలు దగ్గరకు రమ్మనమని ఘనీ మాకు కబురు పంపారు.

పూనే నుంచి వెళ్తున్న కొద్దిమందితో కల్సి నేను ఆ రోజున మెహెరాబాద్‌కు వెళ్ళాను. చాలా మంది పెద్దలు ఆనాడు మెహెరాబాద్‌కు పూనేనుంచి వచ్చారు. అందరిలోకి వయస్సురీత్యా, ఉద్యోగం– పదవి రీత్యా– నేనే అతి సామాన్యుడ్ని– చిన్నవాడిని. ఆనాడు నేను సాధారణ ప్రభుత్వ గుమాస్తాను మాత్రమే. నా వంతు వచ్చినప్పుడు బాబాని దర్శించుకున్నాను. నేలపై మెత్తని పరుపై– గోడకు ఆనుకుని కూర్చున్న మెహెర్‌బాబాను తొలిసారిగా దర్శించుకున్నాను.

నేను బాబాకేసి చూసినంతనే ఆయన నాకేసి సూటిగా నా కళ్ళలోకి చూస్తూ– చిరునవ్వుతో పలకరించారు. మెహెర్‌బాబా దేదీప్యమానంగా వెలుగుతున్నారు. ఆయన కళ్ళలో వెయ్యి వాట్ల ప్రకాశం వుందనిపించింది. అది చూసి ఆయన దివ్యప్రేమ నాపై ప్రసరిస్తోందని– నాకన్పించింది.

అంతలోనే నా మనస్సులో మరో కోరిక మెదిలింది. అదేమంటే నాతో పాటు– నా తల్లితండ్రులను కూడా తీసుకువచ్చివుంటే, వాళ్ళు– అవతారుడ్ని దర్శించుకునేవారు కదా! అనుకున్నాను. అలా మనస్సులో అనుకున్నదే తడువుగా – ఏమిటి! ఆలోచిస్తున్నావ్? అని బాబా నన్ను ప్రశ్నించారు. **"నేను నీ తల్లీ– తండ్రిని ఎరుగుదును. వాళ్ళూ– త్వరలో ఇక్కడకు నా దర్శనం కోసం వస్తారని– తిరిగి బాబా నాతో అనడంతో అవక్కాయ్యాను.**

**అంతేకాదు ప్రస్తుతం నీవు మనస్ఫూర్తిగా నా గురించి ఆలోచించు**.

"They also will come.

Now think of me"

అని బాబా సంజ్ఞలతో ఆదేశించారు.

దాంతో ఖంగుతిన్నాను. మెహెర్‌బాబా సర్వజ్ఞుడు. అయినకన్నీ తెలుసనీ, ఆయన సాక్షాత్తూ అవతారుడనే నమ్మకం నాలో నాకే తెలియకుండా గట్టిపడింది.!! ఆ పిదప, బాబా నన్ను తన దగ్గరగా కూర్చోమన్నారు. ఏం చేస్తుంటావని ప్రశ్నించారు. నేను మహారాష్ట్ర ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ పూనేలో జూనియర్ క్లర్క్‌గా పనిచేస్తున్నానని చెప్పాను. నేను యం.ఎస్సీ చదువుతున్నాననీ చెప్పాను.

బాబా చిరునవ్వుతో "Baba smiled at me and said- Do your M.Sc., or P.hd., Remember onething - Be good to others and I am always with

you" అని బాబా అన్నారు.

బాబా చిరునవ్వుతో, నీవు యం.ఎస్సీ లేదా పి.హెచ్‌డి చెయ్యి.

కానీ ఒక్క విషయం మాత్రం గుర్తుంచుకో!!

అందరితో మంచిగా వుండు. నేను ఎల్లప్పుడూ నీతో వుంటాను- అని ఆదేశపూర్వకంగా అన్నారు.

బాబా నన్ను దగ్గరగా కూర్చో బెట్టుకుని చెప్పిన తొలి ఆదేశంగా నేను స్వీకరించాను.

అవతారుని ఆదేశం అందుకున్న భాగ్యశాలినని నేనెంతో ఆనందించాను.

మూడు నెలలు తిరక్కుండానే నాకు సోషల్‌వెల్ఫేర్ బాలుర హాస్టలు సూపరింటెండెంట్‌గా ప్రమోషన్ ఇచ్చారు. ఈ బాలుర హాస్టల్లో మొత్తం 80 మంది స్టూడెంట్స్ వున్నారు. వాళ్ళలో చాలామంది మెడికల్, ఇంజనీరింగ్, ఇతర డిగ్రీ చేసే వాళ్ళు వున్నారు. మరి కొంతమంది హైయ్యర్ సెకండరీ చదువుకునే వాళ్ళున్నారు. ఆ రోజుల్లో ప్రభుత్వ హాస్టల్సు చాలా తక్కువుండేవి. ఈ స్టూడెంట్స్‌లో కూడా కొంతమంది పెళ్ళిళ్ళైనవాళ్ళు వున్నారు. వారందరి 'గార్డియన్'గా నన్ను ప్రభుత్వం నియమించింది. ఈ స్టూడెంట్స్ అందరి ఆరోగ్యం - చదువు-సంధ్యలతో పాటు- మంచి భోజన ఏర్పాట్లు పర్యవేక్షణాబాధ్యత నాపై వుండేది. ఆ మాదిరిగా బాబా ఆదేశాల ప్రకారం వారందరితో మంచిగా మెలగడం- అందరికీ మంచిచేసి సహాయ పడటం నా కర్తవ్యంగా భావించాను.

ఈ విషయమై నా శాయశక్తులా మనసా వాచా కృషిచేశాను. హాస్టలు విద్యార్థులు కూడా నేనెంటే ఎంతో ప్రేమగా- ఇష్టంగా వుంటుండేవారు. దీనివల్ల నేను తరచు మెహెర్‌బాబా గురించి వాళ్ళతో చెప్తుండేవాడ్ని.

నాకిచ్చిన గవర్నమెంటు క్వార్టర్సులో బాబా సెంటర్ ప్రారంభించాను. ప్రతి శనివారం సాయంత్రం 6 గంటల నుంచి 8 గంటల దాకా సత్సంగ్ నిర్వహించే వాళ్ళం. 10-12 మంది స్టూడెంట్స్ హాజరయ్యేవారు. ఆ విద్యార్థుల్లో ప్రముఖంగా ప్రతాప్ ఆహిర్, జె.కె.రంగోలి, వి.ఆర్.బడే, చవాన్- ఇలా పలువురున్నారు. మీకు తెలుసు, నేడు ప్రతాప్, రంగోలి, మరి ఇతరులందరూ బాబాకు ఎంత సన్నిహితంగా- ఆయన సేవలో నిమగ్నమయ్యారో!!

వీరందరూ బాబాని ఎంతగానో ప్రేమించడం ప్రారంభించారు.

వీరితోపాటు, నా తమ్ముళ్ళు నరేంద్ర థాడే, సురేంద్ర థాడే, నా తల్లి, బాబా సత్సంగ్ కార్యక్రమాలకు హాజరయ్యేవారు.

మా హాస్టలుకు ప్రక్కనే వి.జె.మెడికల్ కాలేజీ వుంది. ఆ కాలేజీలో నేడు మనందరం





ఎరిగిన, ప్రముఖ గాయకుడు పి.మధుసూధన్- అక్కడి సైన్స్ లాబరేటరీలో లాబ్ అసిస్టెంట్‌గా పనిచేస్తుండేవాడు. మధుసూధన్ పాటలంటే చెవులు కోసుకునేవాడు. మా ఇంట్లో వారం వారం బాబా భజనలు- పాటలు పాడటం లాంటివి జరుగుతున్నాయని మదుసూధన్ కూడా ప్రతివారం రావడం మొదలెట్టాడు.

ఈ కార్యక్రమాలకు రాంచంద్రరావ్ గాడేకర్ కూడా హాజరయ్యేవారు. ఆయన రామాయణ, మహాభారతాలని అద్భుతంగా గానం చేశేవారు. అబ్దుల్ ఘనీ అప్పుడప్పుడు వస్తూ పోతుండేవారు. ఆయన వచ్చినప్పుడు బాబా గురించి ఉపన్యాసం ఇచ్చేవారు. ఆ మాదిరిగా పూనేలో మా ఇంట 'పూనే బాబా భజన మండలి' ఏర్పాటయింది.

బాబా దర్శనం చేసుకున్నాక నేను తరచు చాలామందికి ఆయన అందాన్ని, దివ్య ప్రేమను వర్ణించి చెప్తుండేవాడ్ని. మెహెర్‌బాబా సాక్షాత్తూ దేవదేముడని నా నమ్మకం అని చెప్పేవాడ్ని. నా మాటలు వింటున్న మా పూనే సెంటర్ భజన మండలి సభ్యులందరూ కూడా, బాబాను ఒకసారి దర్శించుకోవాలని- ఎలాగైనా త్వరలో ఒక తేదీ ఖరారు చేయించాలని నాపై ఒత్తిడి తెచ్చారు.

**ఇంతలో బాబా దగ్గర్నుంచి- ఆయన 'నవజీవనం'లో ప్రవేశిస్తున్నట్లు ఒక సర్క్యులర్ వచ్చింది. నవజీవనంలో తన మండలి సభ్యులలో ఒకనిగా కలిసి మెలిసి వుంటారని తెలిసింది. ఆ సమయంలో ఆయన "అవతారునిగా" తన మండలిని సయితం భావించ వద్దన్నారు బాబా.**

ఈ సర్క్యులర్ని ఆసాంతం చదివిన మా పూనే భజన మండలి వారు నీరు కారిపోయారు.

కళ్ళనీళ్ళ పర్యంతమయ్యారు.

బాబాని దర్శించుకోవడం- ఆయన ఆలింగన భాగ్యం ఇకపై ఉండవన్న విషయం- మా స్నేహితులందరికీ చాలా బాధ కల్గించింది. ఈ సమయంలోనే మహారాష్ట్రలోని విదర్భ ప్రాంతంలోని అమరావతిలో వుండే 'సూలే' అనీ బాబా ప్రేమికుడు మా వాళ్ళని ఓదార్పుగా మీరందరూ ముందుగా అహ్మద్‌నగర్‌కు వెళ్ళండి. అక్కడ బాబా కార్యదర్శి ఆదీ-కె-ఇరానీ వున్నారు. ఆయన దగ్గర మీ మనస్సులోని బాధ- మాటలు చెప్పండి. మెహెర్‌బాబా దర్శనం ఆయన తప్పక ఇప్పిస్తాడని "సూలే" ధైర్యం చెప్పాడు.

ఆయన చెప్పినట్లే 1949 ఆగస్టు 20న అహ్మద్‌నగర్‌కు వెళ్ళాం. ఆదీ-కె-ఇరానీని కలిశాం. బాబాని ఎట్టి పరిస్థితుల్లోనైనా తప్పక దర్శించుకోవాలన్న మా మనస్సులోని మాట ఎంతో బలంగా ఆయనకు చెప్పాం.

కానీ బాబా దర్శనం ఇప్పించడం తన వల్ల చేతకాదని ఆదీ- స్పష్టంగా చెప్పారు.

మెహెర్‌బాబా నవజీవనానికి సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం ఆయన ఏకాంతవాసంలో వున్నారు. ఇప్పుడు ఆయన ఎవరినీ కలవరు– అది సాధ్యపడదని– ఆదీజీ సుస్పష్టం చేశారు.

ఆదీజీతో ఎంతగా ప్రయత్నించినా **'కుదరదు– వీలుపడదు, సాధ్యంకాదు** ఇవే పలుమార్లు వల్లెవేశారు.

చివరాఖరకు మేం ఏం చెప్పామంటే మేం బాబాకు దగ్గరగా వెళ్ళి ఆయన పాదాలకు ప్రణమిల్లాలని భావించడం లేదు. కేవలం అల్లంత దూరం నుంచైనా ఆయన్ని దర్శించుకుందామని భావిస్తున్నాం. కనీసం ఈ విషయమైనా పరిశీలించమని ఆదీతో అన్నాం.

We want a "JHALAK" from a long distance.

దీంతో ఆదీ కొంత మెత్తబడ్డాడు.

ఆయనేమన్నాడంటే– రేపు ఉదయం 10 గంటల సమయంలో నేను మెహెర్‌బాబాను మెహెరాజాద్ (బాబా నివాసముండే ప్రాంతం) నుండి మెహెరాబాద్‌కు (మండలి హాలు– ప్రస్తుతం బాబా సమాధి వున్న ప్రాంతం) కార్లో తీసుకెళ్తాను.

సాయంత్రం 5 గంటలకు మెహెరాజాద్‌కు తిరుగుప్రయాణం చేస్తాం. 'మీరొక పని చేయండని' ఆదీ మాతో ఇలా అన్నారు. సాయంత్రం 5 గంటల కంటే ముందుగా, ఆరంగావ్ రోడ్డులో ఒక చెట్టు క్రింద మీరు నిలుచుని వుండండి. నేనేం చేస్తానంటే, మిమ్ముల్ని చూసిన నేను కారు డ్రైవ్ చేసేది నేనే కాబట్టి– మీరు నిల్చున్న చోట నుండి నెమ్మదిగా పోనిస్తాను. కారులో బాబా ముందు సీట్లో కూర్చుంటారు. మీరు ఆయన్ని దూరంనుంచి దర్శించుకోవచ్చు. 'ఇంత మాత్రం' నేను చేయగలనన్నట్లు ఆదీ– సలహా ఇచ్చారు.

అదే మహద్భాగ్యం అనుకున్నాం ఆ మర్నాడు సాయంత్రం 4 గంటలకి ఆరంగాం" రోడ్డుకు చేరుకున్నాం. సరిగ్గా ఐదు గంటలకు ఇంకా ఐదు నిముషాలుందనగా – బాబా వారు మెహెరాబాద్ మండలి హాలు వైపు నుంచి వస్తుండటం మేం గమనించాం. అంత దూరం నుంచి అవతారుని దివ్యమంగళరూపం, గాలికి ఎగిరి పడుతున్న ఆయన ఉంగరాల జుత్తు అగుపించింది.

మా వాళ్ళందరూ సంభ్రమాశ్చర్యాల్లో మునిగి పోయారు.

బాబా ఉన్న కారు అలా నెమ్మదిగా మా ముందుకు దగ్గరగా వస్తోంది. అలా ఆ కారు మా ముందు నుంచి వెళ్ళి పోతుందని అనుకున్నాం.

కానీ– ఆశ్చర్యం.





బాబా ప్రయాణిస్తున్న కారు మేం నిల్చున్న చోట దగ్గరగా వచ్చి ఆగింది. మేం మొత్తం ఎనిమిది మందిమి ఉన్నాం.

బాబా కారు నిల్పడమే కాదు. మమ్మల్ని అందర్నీ ప్రేమగా పలకరించారు. ప్రేమగా– మృదువుగా మా చెక్కిళ్ళను స్పృశించారు.

**"నేను నవజీవనం గడుపబోతున్నాను. ఏకాంతవాసంలో వున్నాను. ఈ సమయంలో నేను ఎవరినీ కలవను కానీ, మీకు నాపై గల అపార ప్రేమ నన్ను ముగ్ధుడ్ని చేశింది. "I am moved with your Love", అని బాబా సంజ్ఞలతో సుమారు 10 నిముషాలు పైగా ఆరంగాం రహదారిపైనే బాబా మాతో గడిపారు.**

మా ఆనందానికి అవధులు లేవు. మా వాళ్ళు ఆనందం పట్టలేక ఆరంగాం రోడ్డుపైనే ఎంత సేపో నృత్యం చేశారు. ఆనాడు ప్రముఖగాయకుడు మధుసూధన్ ఆనందం, సంతోషంతో మరెన్నో భజనలు కంపోజ్ చేశాడు.

పూనేలో నాలుగు బాబా కేంద్రాలు ఏర్పాటయ్యాయి. ఒకటి మాయింట్లో వుంది. ప్రతి శనివారం సత్సంగ్ భజనలు మా యింట్లో జరుగుతాయి. మరోమూడు గాడేకర్ ఇంట్లో (ఆదివారం), శ్రీ బండెళ్ళు (సోమవారం), మా తల్లి గారింట్లో ప్రతి గురువారం సత్సంగ్ నిర్వహిస్తున్నాం.

బాబా నవజీవనంలో ప్రవేశించారు. బాబా బెనారస్ నుంచి డెహ్రాడూన్‌కు వెళ్ళారు. డూన్ నుంచి నలుగురు మండలి సభ్యులు డా॥ ఘనీ, ఆదీ–కె–ఇరానీ, బాబా దాస్, అన్నా జక్కయ్య–లను బాబా తిరిగి వాపసు పంపేశారు.

డా॥ ఘనీ నేరుగా పూనేలోని మా కేంద్రానికి వచ్చారు. బాబా గడుపుతున్న నవజీవనం గురించి తొలిసారిగా ఆయన ప్రసంగం ద్వారా మేం ఆయన నుంచి నేరుగా తెలుసుకున్నాం.

ఆ దరిమలా 1950 డిశంబరు 20న మాకు ఒక టెలిగ్రాం బాబా దగ్గర్నుంచి వచ్చింది. ఆ టెలిగ్రాం సారాంశం ఏమంటే పూనే భజన మండలిని మహాబలేశ్వర్‌లో వున్న బాబా ఎదుట భజనలు – కీర్తనలు ఆలాపించాలని ఆహ్వానం అందింది. ఐతే, ఆధ్యాత్మికంగా గానీ మరే యితర కోరికలు మెహెర్‌బాబాని కోరగూడదని ఆ తంతిలో పేర్కొన్నారు. భగవంతుడి నుంచి నేరుగా మా భజన మండలికి ఆ సమాచారం అందడంతో మా వారి ఆనందానికి అవధులు లేవనే చెప్పాలి.

మహాబలేశ్వర్‌లో బాబా ఎదుట భజనలు ఆలాపించాలని నిత్యం ప్రాక్టీస్ ప్రారంభించాం.

ఒక ప్రక్క ప్రయాణ సన్నాహాలు మొదలెట్టాం.

ఒక రోజున బాబా ప్రేమికులు సోదరులు 'ఖాక్ మా యింటికొచ్చారు. మీరు బాబా ఎదుట చదవమని ఒక ఘజలు రాసి, ఆ కాగితాన్ని నాకిచ్చారు.

ఆలాగేనని చెప్పి ఆ కాగితాన్ని భద్రం చేశాను. ఆ రోజు సాయంత్రమే 'ఖాకా' తుదిశ్వాస విడిచారు. ఈ విషాదవార్త తెలుసుకుని మేమెంతో బాధపడ్డాం. డా॥ ఘనీకి ఖాక్ సాబ్ రాసిన ఘజలు- కాగితాన్ని చూపించాను- ప్రతి పంక్తిలో తనకు భగవదైక్యం లభించిందని – ఖాక్‌సాబ్ తన ఘజల్ రాయడం చూసి – నిజంగా ఆయన అవతారునిలో లీనమయ్యాడని – ప్రకటించారు.

డిశంబరు 25న ఉదయాన్నే ఉదయం 8 గంటలకల్లా మేమందరం బాబా ఎదుట మహాబలేశ్వర్‌లోని ఆఘాఖాన్ ప్యాలెస్‌లో హాజరయ్యాం.

బాబా మమ్ముల్ని చూస్తూ మీరందరూ నా దగ్గరకు వచ్చారు. ఈ పెద్ద హాలులో – ఈ నాల్గు గోడలకు ఆవల మరో ప్రపంచం వుందన్న విషయం మరచిపోండి!! హాయిగా ప్రశాంతంగా వుండండి!! హృదయ పూర్తిగా మీ భజనలు ఆలాపించండన్నారు.

You have now come to me.

So, forget that there is a world beyond the four walls of this hall.

Be free.

And sing bhajans with all your hearts. అన్నారు.

మేం ఏకబిగిన 12/15 పాటల దాకా పాడాం.

మధుసూధన్ కంపోజ్ చేసిన పాటలు ఇక నిండుకున్నాయి.

ఆయన స్టాక్ పూర్తయిపోయింది.

ఐతే, బాబా మాత్రం అలసిపోలేదు. ఇంకా పాటలు పాడమన్నారు.

బాబా ప్రేమికులు మధుకర్/ గాడేకర్‌లు రాముడు, కృష్ణుని గీతాలు పాడటం మొదలెట్టారు.

దీంతో బాబా ఇబ్బందికరంగా చూస్తూ యుగయుగాలుగా ఈ భజనలు విని, విని నా చెవులకు బోర్ కొట్టింది అన్నారు.

రాధకు సంబందించిన గీతాలుంటే పాడమన్నారు. సడన్‌గా బాబా రాధకు సంబందించింది అనగానే ఉన్నఫళంగా మా బుర్రలకేమీ తట్టలేదు. కానీ- బాబా నేనొకటి పాటతానన్నాను. ఆ భజన రాధకు సంబందించిందే.

నేను ఆ పాట పాడటం మొదలెట్టగానే బాబా చాలా ఆనందంతో, డోలక్ వాయించేవాని దగ్గర్నుంచి ఆ డోలక్ తన ఒడిలోకి తీసుకుని తానుగా ఆ వాయిద్యాన్ని మోగించారు.





దైవీ సన్నిధిలో మేమందరం- స్వర్గధామంలో వున్న అనుభూతిని మనసారా అనుభవించాం!!

అదొక మధురక్షణం. మరచిపోవాలన్నా మరుపురాని రోజు. డిశంబరు 25. పూనేకు తిరిగి వచ్చేశాక, డా॥ ఘనీతో మాటా – మంతీగా రాధకు సంబంధించిన పాట బాబా పాడమన్నారు, అని ఇతర విషయాలన్ని పూస గుచ్చినట్లు చెప్తుంటే మీరందరూ ఎంతో అదృష్టవంతులని మమ్మల్ని ఆయన కొనియాడారు. డిశంబరు 25 అంటే మెహెరామాయి పుట్టినరోజు. ఆమె అవతారునికి రాధ లాంటిదని గుర్తుచేశారు. మహాబలేశ్వర్‌లో బాబా మమ్మల్ని ఖాక్‌సాబ్ ఎలా మరణించాడో బాబా మాతో వాకబు చేస్తారేమో ననుకున్నాను కాని బాబా ఆ ఊసే ఎత్తలేదు. మేమూ ఆ విషయాన్ని ప్రస్తావించలేదు సరికదా మధుసూధన్‌ని ఖాక్‌సాబ్ రాసి ఇచ్చిన ఘజల్‌ని గానం చేయమన్నారు. ఆయన ఆ ఘజల్‌ని గానం చేస్తుంటే – బాబా నిశ్శబ్దంగా, శూన్యంలోకి చూస్తూ- సుమారు ఐదు నిముషాలు పైగా గడిపారు. ఆ పిదప ఖాక్ తనను చేరాడని ప్రకటించారు. నేనయితే ఆశ్చర్యపోయాను. అవతారునికి అవగతం కాని విషయమేమీ వుండదని మరోమారు నిర్ధారించారు.

ఇవన్నీ వాస్తవాలు-

అవతారునితో గడిపిన ఈ క్షణాలు నిజం – సత్యం అని తన కళ్ళతో చూస్తేగానీ నమ్మని కొందరి కోసం అన్నట్లు అప్రయత్నంగా థాడే అన్నారు.

సుమారుగా ఈ సమయంలోనే మా భజన బృందానికి బాబా పూనే భజన మండలి అని నామకరణం చేశాం.

ఇదిలా వుంటే, నన్ను జిల్లా సాంఘిక సంక్షేమ శాఖాధికారిగా ప్రమోషన్‌తో అహ్మద్‌నగర్‌కు బదిలీ చేశారు. ఈ సమయంలో మెహెరాబాద్‌లో బాబా మండలితో సన్నిహితంగా మెలిగే అవకాశం మెండుగా లభించింది.

ఆ తర్వాత మరో ప్రమోషన్‌పై Officer on special Duty for Nomadic Tribes and Criminal Tribes of entire State of Maharashtra గా నియమించారు.

అడవుల్లో తిరిగే గిరిజనుల అభివృద్ధికై పలు పథకాలు చేపట్టడమే ఈ శాఖాధికారిగా నా ప్రధాన కర్తవ్యం. గిరిజనుల ఆర్థిక, సాంఘిక, సామాజిక స్థితిగతులపై క్షుణ్ణంగా అధ్యయనం చేసే భాగ్యం నాకు కల్పించారు బాబా అనుకున్నాను.

కేవలం పదకొండునెలలో గిరిజనుల అభ్యున్నతికై తగిన ప్రణాళికలు రూపొందించిన నివేదికను ప్రభుత్వానికి అందజేశాను.

ఐతే, ఈ పనిలో చాలా యిబ్బందులుండేవి. ఆనందం కంటే ఇక్కట్లు అధికం. ఈ

విషయాన్నే బాబాతో ఒక సందర్భంలో అన్నాను. అప్పట్లో బాబా గురుప్రసాద్‌లో వున్నారు. బాబా నన్ను చూసి నీ క్రొత్త వుద్యోగం ఎలా వుందన్నారు. అంత తృప్తిగా లేదని బాబాతో అన్నాను. ఈ నిమ్న జాతీయులు ఏదో ఒక ప్రాంతం, ప్రదేశంలో వుండరు. ఎప్పుడు తిరుగుతూ వుంటారు. వాళ్ళని పట్టి వారి విషయాలు తెలుసుకోవడం బహు కష్టంగా ఉంది బాబా అన్నాను. ఉద్యోగం చేయడం దుర్లభంగా ఉందన్నాను. బాబా ఒక్కసారిగా నాపై కోపానికి వచ్చారు.

**"నేను వారందరిలో వున్నానని మరచిపోవద్దన్నారు బాబా. కష్టపడి పనిచేయమన్నారు. నిజాయితీ పనిచేయమన్నారు. నేను సహాయం చేస్తానని బాబా అభయమిచ్చారు. అలా బాబా నాలో క్రొత్త శక్తిని నింపారు.**

గిరిజనుల అభ్యున్నతిపై నేనిచ్చిన నివేదికను మహారాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది. నా సూచనల మేరకు గిరిజన తండాలలో జిల్లాస్థాయి అధికారాల్ని నియమించింది.

ఆ తర్వాత ఏమైందంటే నన్ను **ధూలే** జిల్లాలోని షహదా ప్రాంతానికి ప్రభుత్వం బదిలీ చేశింది. గిరిజనులు అక్కడ విల్లు- విల్లంబులతో తిరుగుతారు. ఇలాంటి గిరిజన ప్రాంతానికి వెళ్ళడానికి నాకే మాత్రం యిష్టంలేదు.

ఒక సందర్భంలో (1963 సెప్టెంబరు 5 ) బాబాని కల్సినప్పుడు బాబా ఎదుట ఈ విషయాన్నే ఉన్నది ఉన్నట్లుగా చెప్పాను. అక్కడకు వెళ్ళడానికి నా కిష్టం లేదని బాబాతో అన్నాను. ఇందుకు ముఖ్యకారణంగా బాబాని తరచు కల్సుకునే అవకాశం ఉండదని బాబాతో అన్నాను.

**ఈ విషయమై బాబా నాతో కోపంగా, నేనెప్పుడు నీకు దూరంగా వుండను** "I am there" **"నేను నీతోనే వున్నాను" అంటూ రెండుమార్లు పదే పదే అంటూ నీవు తప్పక అక్కడ వెళ్ళాలని ఆదేశించారు.**

నా జీవితంలో నేను అవతారుడి నుంచి నేరుగా అందుకున్నా రెండవ ఆదేశం ఇది అని థాడే అన్నారు.

**నిరుపేద గిరిజనుల అభివృద్ధికి నీవు వెళ్తున్నావని మరిచిపోవద్దని బాబా అన్నారు. నీ దగ్గరకు ఎవరు వచ్చిన నేనే నీ దగ్గరకు వచ్చానని భావించి- వారికి హృదయపూర్తిగా వారి పనులు చేసి పంపించు" అని బాబా అన్నారు.**

Let people call God or Fraud, you tell them that I am the Avatar of the Age.

నేను ఈ యుగావతారుడిని అని ప్రజలు నమ్మినా - నమ్మకపోయినా, వారందరికీ నా గురించి చెప్పు- అని బాబా నన్ను ఆదేశించారు.





అలాగే, మధువు, మగువ, ధనం (లంచాలు) ముట్టవద్దని బాబా నన్ను శాసించారు.

My Nazar is on you.

I will help you

నా ఆశీశ్శులు నీకు ఎల్లవేళలా ఉంటాయి. నా సహాయం నీ కందిస్తానని బాబా భరోసా ఇచ్చారు.

నేను ధూలే ప్రజల్ని చూసి భయపడ్డాను. కానీ, వారు ప్రేమతో పది సంవత్సరాలు ఆ ప్రాంతం నుండి బదిలీ కాకుండా వారి ప్రేమ బంధీలో - నున్నుంచారు. ఆ తర్వాత స్థానిక జిల్లా పరిషత్‌లో డిప్యూటీ ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా పదోన్నతిలో పనిచేశాను. నేనెక్కడికి బదిలీపై వెళ్ళినా, ఆయా ప్రాంతాల్లో బాబా సెంటర్‌లు నెలకొల్పాను.

నేను ఈ నాటికీ బాబా నామవ్యాప్తి, అవతారుని ప్రేమతత్వం గురించి పది మందికి తెలియజేయాలనే అనునిత్యం ప్రయత్నిస్తున్నాను.

**బాగా హత్తుకున్న ఒక్క విషయం**

బాబా సమక్షంలో మీరు రెండు దశాబ్దాలుపైగా అత్యంత సన్నిహితంగా వుండి ఎన్నో అనుభూతులు, మనసారా అనుభవించారు. ఐతే, మీ మనస్సుకు బాగా హత్తుకున్న ఒక్క విషయం ప్రస్తావించమన్నాను. నా మాట పూర్తికాకుండానే శ్రీ థాడే ఇలా చెప్పుకొచ్చారు.

1966 సంవత్సరం, సెప్టెంబరు నెల, గిరిజన ప్రాంతాల్లోనే నా ఉద్యోగం.

సెప్టెంబరు 5,6,7, తేదీలలో పెద్ద తుఫాను వచ్చింది. అది సునామీలాగా ఉంది.

తపతీ నదీ తీరంలో ఉన్నాం మేము. లోతట్టు ప్రాంతాలలో వుండే గిరిజనులందర్నీ సురక్షిత ప్రాంతాలకు తరలించాం. ఎడతెరిపి ఎరుగని వానలు. నిత్యం 16 సెంటీమీటర్ల వాన కురిసింది. నదులూ- వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. రోడ్లు తెగిపోయాయి. చెరువులూ- వాగులకు గండ్లు పడ్డాయి. సమాచార వ్యవస్థ ఛిన్నాభిన్నమైంది. చుట్టూతా నీళ్ళు. మధ్యలో చిన్ని భూభాగంలో మేమూ, సుమారు 28 వేల జనాభా ప్రాణాలు అరచేతిలో వుంచుకుని బిక్కుబిక్కుమని వున్నాం.

అన్యధాశరణం నాస్తి. ధైర్యాన్ని కూడా దీసుకుని, బాబాని ప్రార్థించడం మినహా మరొకటి చేయలేని నిస్సహాయస్థితి.

చేయగల్గినంత చేశాం. ప్రజల్ని ఉత్సాహపరుస్తూ- మెహెర్‌బాబాని ధ్యానించమని సలహా మాత్రం ఇచ్చాను.

సెప్టెంబరు 9 నాటికి గండం గట్టెక్కింది. అందరం ఊపిరి పీల్చుకున్నాం. వరద ఉధృతి తగ్గింది. అందరం ప్రాణ భయంనుండి బయటపడ్డాం.

అవతార్ మెహెర్‌బాబాకి జై అని నినాదాలు చేస్తూ గిరిజనులు నృత్యం చేశారు.

జై మెహెర్‌బాబా- అని నేనూ హాయిగా గాలి పీల్చుకున్నాను. ఆవేళ అయితే, స్థానికులందరూ ఏమన్నారంటే - జరిగిన ఈ విపత్తునంతటినీ వర్ణిస్తూ- బాబాకు ఓ లేఖ రాయమని- నన్ను పురమాయించారు.

నేను కాదనలేదు. తప్పక అలాగే నన్నాను.

సమాచార వ్యవస్థ చక్క బడనీయమనుకున్నాను.

ఆశ్చర్యం !!

బాబా రాంచందర్ రావ్ గాడేకర్‌కు ఒక టెలిగ్రాం పంపారు. ఆ టెలిగ్రాం మమ్ముల్ని ఉద్దేశించే బాబా పంపారు. ఆ తంతి సారాంశం ఇలా ఉంది.

TODAY I REMEMBER MY THADE & FAMILY ARE GREAT IN THIER LOVE FOR THIER MASTER. I AM VERY MUCH PLEASED WITH MY WORKS HIS DOING IN THE REMOTE AREAS OF DHULE DISTRICT. MY LOVE AND BLESSINGS

- MEHER BABA.

ఈ విషయం తెలుసుకుని ఆనందంతో - నా కళ్ళు చెమ్మగిల్లాయి.

అవతారుని ఈ దయను నేనెలా మరచిపోగలనని ముగించారు.

●●●





# గాయకులకు గొప్ప అవకాశం

తెలుగు గాయనీ గాయకులందరికీ ఇదొక గొప్ప అవకాశం. బాబా పాటలు పాడుతున్న వారందరికీ, మంచి గాత్రసౌరభం గల యువతను ప్రత్యేకంగా ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో బాబా ప్రేమికులు శ్రీ శ్రీనిబాబా, చెన్నై ఒక మంచి కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ కార్యక్రమంలో భాగంగా మధురంగా బాబా భజనలు- సంకీర్తనలు ఆలాపించే యువత లేదా యితర స్త్రీ- పురుషులు అందరూ వయో లింగబేధం లేకుండా, తమకు బాగా నచ్చిన, వచ్చిన కీర్తనలను ఒక క్యాసెట్/ సి.డి.లో రికార్డు చేసి శ్రీనిబాబుకు పోస్టులో పంపవల్సిందిగా కోరుతున్నారు. ఇటీవల "మెహెరాంజలి" పేరిట శ్రీనిబాబు రూపొందించిన సి.డి.లోని ఏదేని ఒక కీర్తనను చక్కగా ప్రాక్టీసు చేసి శ్రీనిబాబాకు అందేలా ఒక క్యాసెట్‌లో రికార్డు చేసి పంపవల్సింది.

మరిన్ని వివరాల కోసం ఆయన అడ్రస్ Sri J. Srini Baba, Kalaranjani School of Music, Flat -C, No.53, AVM Avenue, Ist Main Road, Virugambakkam, Chennai- 600 092, email: srinimusic@ gmai.com, Ph: 09841195273, లేదా: 044-22483288, 09841081091

అనంతరం గాయకుల గాత్ర మాధుర్యం వారి శృతి, లయలను పరిగణలోకి తీసుకుని, ఆడిషన్ టెస్ట్ మాదిరి అక్టోబర్ నెలలో విజయవాడలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అక్టోబర్ లోగా బాబా ప్రేమికులు తమ పాటలు రికార్డు చేసిన క్యాసెట్టు తమకు పంపవలెనని ఆయన అన్నారు.

విజయవాడలో ఏర్పాటు చేసిన పాటల ఆడిషన్‌లో ఎంపికయిన వారిని, చెన్నై నగరంలో అతి పెద్ద సినీ పాటల రికార్డింగ్ సంస్థకు ఆహ్వానించి, వారిచేత పాటలు పాడించాలని, ఆ పాటలక్యాసెట్లు/ సిడిలు నవంబరు నెలనుండి ప్రారంభమయ్యే అవతార్ మెహెర్‌బాబా జన్మదినోత్సవాలలో విరివిగా ప్రతి ఇంటా వినిపించాలన్నది తమ లక్ష్యం అని శ్రీనిబాబు అన్నారు.

ఇదొక బృహత్తర పథకం. మంచి కార్యక్రమం.

పాడువారికి మంచి అవకాశం. ఏతావాతా మంచి సంకీర్తనలు వెలువడితే శ్రోతలకూ మహద్భాగ్యమే కదా!! అందాకా వేచి వుందాం!! !!!

# అవతార్ మెహెర్‌బాబా జీవిత చరిత్ర

ఆంగ్ల మూలం: - భావూ కల్చూరీ,
లార్డ్ మెహెర్
వాల్యూం-3 (1925-29)

**మెహెర్‌ప్రభు - వాల్యూం-3**

***- తెలుగుసేత: మల్లాది రామారావ్, న్యూఢిల్లీ***

మే 1వ తేదీ (1927)న మెహెరాశ్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. మెహెరాబాద్ నుంచి ఆరంగావ్‌వరకూ పిల్లలు, టీచర్లు, మండలివారు పెద్ద వూరేగింపుగా కదిలివెళ్ళారు. బాబాకూడా వాళ్ళతోపాటు నడిచి వచ్చారు. రెండున్నరకి వూరేగింపు మొదలయింది. డప్పు వాయిద్యాలు, వాళ్ళ వెనక కోలాటం చేస్తూ ఇంకొందరు వస్తూంటే వూరేగింపు ముందుకు కదిలింది. ఆరంగావ్‌కి చేరగానే, బాబాకి ఘన స్వాగతం పలికారు. నామజపం చేశారు. భక్తి పాటలు పాడారు. బాబాకి ఆరతి పట్టారు. బాబా అందరికి ప్రసాదం పంచారు. ఆ శుభసమయాన్ని చరిత్ర పుటలకి ఎక్కిస్తూ ఫోటోతీశారు.

మెహెరాశ్రమాన్ని ఫ్యామిలీ క్వార్టర్లలో ఏర్పాటుచేసిన సంగతి పాఠకులకి గుర్తిందికదా! ఆశ్రమ సిబ్బందికి కూడా అక్కడే బస ఏర్పాటు చేశారు.

ఆశ్రమంలో పదిమంది పిల్లలు చేరారు. వారు బబన్ షాహనే, బాబూ కాలే, బన్షి, బాల చంద్ర, బీవ, ఛాబు, దత్తూ, మెహేందర్గే, హరి, మధూషిండే, మురళి కాలే వీరందరి బస ఆశ్రమంలోనే. మరో ఇద్దరు పిల్లలకి మాత్రం ఫ్యామిలీ క్వార్టర్లలోనే వుండమన్నారు. వీళ్ళలో ఒకడు సిద్ధూ. రెండోకుర్రాడు మస్తాన్. ఇతను భగవన్మోత్తుడు.

ఇప్పటివరకూ ఇక్కడవున్న హజరత్ బాబాజాన్ బాలికల పాఠశాలని మెహెరాబాద్‌కి మార్చారు. అక్కడ ఫోస్టాఫీసు బిల్డింగ్‌లో నడపసాగారు. మరి అక్కడ వుంటున్న మహిళా మండలి బసని మరో చోటకి మార్చారు.

మెహెరాశ్రమ బాలుర అవసరాలని బాబా స్వయంగా పర్యవేక్షించారు. వాళ్ళ తిండి బట్ట, చివరకు కాళ్ళకు వేసుకొనే చెప్పులు కూడా సక్రమంగా సమకూరేలా బాబా చూశారు. ప్రతి పిల్లవాడికీ వో ట్రంకు పెట్టె ఇచ్చారు. ప్రతి సామాన్లు ఇందులో పెట్టుకోమన్నారు. నల్లటోపీ, ఖాకీషర్టు, రుమాలు, రగ్గు, దుప్పటి, దిండు, రెండు





తలపాగాలు - అందకీ ఇచ్చారు.

మీ అందరికీ ఇక్కడ శాఖాహారమే పెడ్తారని స్పష్టం చేశారు. వంటా వార్పూ బాధ్యతలని ఛగన్‌కి అప్పగించారు. ఉదయాన్నే బ్రేక్‌ఫాస్ట్ క్రింద చపాతీ పెట్టి టీ ఇచ్చేవారు. మధ్యాహ్న భోజనం క్రింద అన్నం, పప్పు, కూర, చపాతీ పెట్టేవారు. రాత్రిళ్ళు చపాతీలు, రెండుకూరలు వడ్డించేవారు.

మెహెరాశ్రమ ప్రారంభోత్సవ శుభ సమయంలో రమ్జూ అబ్దుల్లా వచ్చాడు. ప్రతినెలా 20 రోజులు మెహెరాబాద్‌లో వుండమని బాబా అతడిని ఆదేశించారు. మిగిలిన పదిరోజులు ఇంటిదగ్గర తాలేగావ్‌లో వుండమన్నారు.

హజరత్ బాబాజాన్ స్కూలుకి ధాకే ప్రిన్స్‌పాల్ అయ్యాక అతనికి మెస్ క్వార్టర్లలో గది కేటాయించారు. ఇందువల్ల పాపం గుస్తాద్‌జీకి స్థానచలనం వచ్చింది. అతగాడి గదిలో ధాకేకి మారటమే ఇందుకు కారణం. మరి గుస్తాద్‌జీ ఎక్కడవుండాలి? జోపిడీ వరండాలో వుండమన్నారు. అక్కడ అతని కోసం కాస్తంత మరుగు కల్పించారు. బాబా సంగతి మీకు తెలుసుగదా. ఎప్పటిలానే గుస్తాద్‌జీపై చాలా ఆంక్షలు పెట్టారు. నువ్వొక్కడివే వుండాలన్నారు. మండలివారికి దూరంగా వుండమన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వరండా వదిలిపెట్టి వెళ్ళకూడదని స్పష్టం చేశారు. కాలు ముడుచుకోవాల్సి వస్తేనే ఇక్కడి నుంచి బయటకి వెళ్ళు అన్నారు.

గుస్తాద్‌జీ వాగుడు పిట్ట. పొట్టనిండా కబుర్లున్నాయి. సాయిబాబా, ఉపాసినీ మహారాజ్, హజరత్ బాబాజాన్‌ల శిష్యరికం చేసేప్పటి విశేషాలని కథలు కథలుగా చెప్పేవాడు. ఒకోసారి వినేవాళ్ళకి విసుగు అనిపించేది. ఈ పెద్దాయన కాసేవు నోరుమూసుకుంటే ఎంత బాగుండునో అనుకునేవారు మండలివారు అప్పుడప్పుడు. ఒక రోజున మాటల సందర్భంలో బువాసాహెబ్ గుస్తాద్‌జీని కాస్సేపు ఆట పట్టించాడు. అంతే కోపం తారస్థాయిన వచ్చింది. రెండు గంటలు ఏకధాటిన దుమ్మెత్తి పొశాడు. గుస్తాద్‌జీ 'వాగ్ధాటి' బాబా చెవిన పడింది. ఇహ లాభం లేదు. ఇతని నోటికి తాళం వేయాలనుకొన్నారో ఏమో, "ఇప్పటి నుంచి నువ్వు మౌనం" పట్టమన్నారు. బువాసాహెబ్ చేత గిల్లికజ్జా బాబానే పెట్టించారేమో! ఈ వొంకని గుస్తాద్‌జీ నోరు నొక్కేయవచ్చు కదా!

గుస్తాద్‌జీని మే1వ తేదీ (1927) నుంచి మౌనధారణ చేయమన్నారు. "నువ్వు మౌన వ్రతం పడితే నా పని ఎంతగానో సానుకూలమవుతుందని చెప్పారు. నీ మౌనం నా కోసమే సుమా" అన్నారు.

మీ ఆజ్ఞ ప్రభూ అన్నాడు. అంతే ఆవేళ్టి నుంచి చనిపోయేవరకూ నోరు విప్పలేదు. సంజ్ఞలద్వారా మనసులో మాట చెప్పేవాడు. గుస్తాద్‌జీ 1958లో కన్నుమూశాడు. అంటే సుమారు 31 సంవత్సరాలపాటు మౌనవ్రతం చేసిన ధన్యజీవి.

గుస్తాద్‌జీ 'మౌనం' పట్టిన కొద్దిరోజుల తర్వాత, దౌలత్ జె. ఇరానీ కూడా బాబా ఆజ్ఞమేరకి మౌన దీక్ష పట్టింది. ఆఖరి శ్వాస వదిలేవరకూ పెదవి కదపలేదు. బాలా తంబత్‌ని కూడా బాబా మౌనం పట్టమన్నారు. కస్బాపేట మండలినాటి వ్యక్తి ఇతను.

1925 నుంచి మెహెరాబాద్‌లో వుంటున్నాడు. శేషజీవితం "మౌనం"గా గడిపాడు. ఇంతకూ చెప్పవచ్చేదేమంటే, 1927లో మెహెరాబాద్‌లో ముగ్గురు మౌన యోగులు వెలిశారు. వీరి మౌనం వారి కోసమే. వారి ఆధ్యాత్మికోన్నతికోసమే. మరి బాబా మౌనం అలాకాదు. యావత్ ప్రపంచాన్నీ తన మౌన సాగరంలో వోలలాడించడానికే బాబా మౌనం పట్టారు.

మెస్ క్వార్టర్లలో నడుస్తున్న స్కూలు దరిదాపులకి ఎవ్వర్నీ వెళ్ళనిచ్చేవారు కాదు. కేవలం పని వాళ్ళు మాత్రమే అక్కడికి వెళ్ళవచ్చు. మే 5వ తేదీన శంకరనాథ్‌ని వాచ్‌మన్‌గా నియమించారు. అతగాడు ధుని దగ్గర కూర్చొనాలి. మండలివారు కానీ, బయటివారు కాని స్కూలు దరిదాపులకి వెళ్ళకుండా చూడాలి.

రోజులు గడుస్తున్న కొద్దీ, స్కూలులో పిల్లల సంఖ్య పెరుగుతోంది. స్కూలు బిల్డింగ్ విస్తరిస్తే ఎలా వుంటుందనిపించింది. అదనంగా ఎన్ని క్లాసురూంలు కావాలి. ఈ ప్రశ్నలు చర్చనీయాంశాలయినయి. కానీ ఇదమిద్ధంగా వో నిర్ణయం తీసుకోలేదు.

మెహెరాశ్రమ పిల్లలు గురించి బాబా వో మాట చెప్పారు. ఆ వేళ మే 8వ తేదీ "మెహెరాశ్రమంలో వుండటం వల్ల ఈ పిల్లలు బాగా లాభపడతారు. జీవిత గమ్యమైన బ్రహ్మైక్య సిద్ధి చేరుకోవటానికి ఆశ్రమ జీవనం ఎంతగానో దోహదం చేస్తుంది. జీవిత కాలంలో ఏం లాభం రాకపోయినా, మరికొన్ని జన్మల్లో గమ్యం తప్పకుండా చేరుతారు అని అన్నారు. మరో మాట శెలవిచ్చారు. అవతారుని సర్కిల్ గురించిన ఆమాటలు చాలా నర్మగర్భంగా చెప్పారు. "సిద్ధి గురించే కాక, నా సర్కిల్ గురించికూడా ఎన్నో సంగతులు వివరించాలి. కానీ ఏం చేయను. బాబాజాన్ సజీవంగా వున్నంత కాలం, నా సర్కిల్‌కు సంపూర్ణత తీసుకురాలేను", అన్నారు.

ఆ వేళ ధాకేకి మళ్ళీ చివాట్లు పడ్డాయి. నిసాల్‌కి కూడా అక్షింతలు వేశారు. "ధ్యానం ఎలా చేయాలో చెప్పాను. కానీ మీరిద్దరూ చెప్పిన ప్రకారంగా చేయటం లేదని", నిలదీశారు. వారిద్దరూ తమ తప్పు వొప్పుకొన్నారు. క్షమించమన్నారు.

బాబా దగ్గరకి రావాటానికి పూర్వం, ధాకే చక్కగా ధ్యానం చేసేవాడు. అయితే బాబా దరి చేరాక, బాబా ఇచ్చ ప్రకారం నడ్వటమే గొప్ప ధ్యానమన్న అభిప్రాయం ఏర్పడింది. అందుకనే ధ్యానమంటే ఆసక్తి తగ్గింది. కానీ బాబా ధ్యానం చేయమంటే తప్పించుకోగలడా? ధాకే మనస్సు బాబాకి తెలియకపోతేకదా! అందుకనే ధాకే బదులు ధ్యానం చేయమని రమ్జూని పురమాయించారు. నాపై అంతటి బరువుమోపకు బాబా





అంటూ రమ్జూ ప్రాధేయపడ్డాడు. బాబా సరేనన్నారు. ధాకే, పాద్రీ, రమ్జూలు ముగ్గురికీ ధ్యానం నుంచి మినహాయింపు ఇస్తున్నానన్నారు. ఐతే మరోపని చేయండి అన్నారు. ఏమిటి బాబా ఆ పని అని వారు ముగ్గురూ ఆత్రంగా అడిగారు. "ఏం లేదు! రోజూ నాకు శాక్టన్ బ్లేక్ వ్రాసిన డిటెక్టివ్ కథలు చదివి వినిపించండి,' అన్నారు. హమ్మయ్య ఇంతేనా అని వాళ్ళు వూపిరి పీల్చుకొన్నారు.

మే 9వ తేదిన బాబా తల్లి షిరీన్, సోదరి మణి మెహెరాబాద్‌కు వచ్చారు. చాలా రోజులున్నారు. మహిళామండలిలో వాళ్ళకి బస ఏర్పాటైంది.

మూడురోజుల తర్వాత గైమాయి జెస్సావాలా, సాధే కుటుంబీకులు కొందరు వచ్చారు. "ఎక్కడ నుంచి వస్తున్నారని", బాబా అడిగారు. 'నాగపూరు మావూరు. అక్కడి నుంచి వస్తున్నాను', అని గైమాయి బదులిచ్చింది. "నువ్వెంత అదృష్టవంతురాలివి. నీ అదృష్టం మాటల్లో చెప్పలేను. ఎందుకో తెలుసా?", అని బాబా అడిగారు.

"నీకు పంచ సద్గురువులు. వారిలో తాజుద్దీన్‌బాబా ఒకరు. ఆయన నాగపూర్‌లోనే వుండేవారు. ఎప్పుడైనా దర్శించావా", అని ప్రశ్నించారు.

"ఆ! చూశాను", అంది. మాది నాగపూర్ అని చెప్పాను కదా! మా బావగారిదీ అదే వూరు. ఆయన మాకంటే ముందు నాగపూరులో స్థిరపడ్డాడు. వాళ్లయింటికి తాజుద్దీన్‌బాబా వచ్చేవారు. వరండాలో కుర్చొనేవాడు. మేము నాగపూర్ చేరాక కూడా తాజుద్దీన్ మా బావగారింటికి వచ్చేవారు. మా అందరి యోగక్షేమాలు తరచి తరచి అడిగేవారు. ముఖ్యంగా మా అబ్బాయి ఏరుచ్ బాగోగుల పట్ల తాజుద్దీన్‌బాబా ప్రత్యేక శ్రద్ధ వహించేవారు అని గైమాయి చెప్పింది.

"అలా అయితే, మీరు మరింత అదృష్టవంతులు", అని బాబా అన్నారు. గైమాయి మనస్సు ఆనందంతో నిండిపోయింది. తన ఆడ పిల్లలకి ఉపనయనం (పార్శీ సంప్రదాయం)కు రమ్మని బాబాని ఆహ్వానించింది. వీళ్ళ ఉపనయనం (నగర్‌లో) అక్బర్ ప్రెస్ ఆవరణలో చేస్తున్నామని చెప్పింది.

'ఆ కార్యక్రమాన్ని నా చేతులమీద జరపనిస్తావా, అని బాబా అడిగారు.

"అంతకంటే మహద్భాగ్యం ఇంకేముంటుంది బాబా, అని గైమాయి బదులిచ్చింది.

"అయితే వో పని చేయి. రెండు సాద్రాలు (యజ్ఞోపవేతాలు) తెప్పించు. పార్శీ పండితులని ఉపనయనం చేయనీయి. వాళ్ళ పూజలయ్యాక నా వంతు కార్యక్రమం నేను చేస్తాను," అన్నారు.

బాబా ఇచ్ఛ ప్రకారం గైమాయి చేసింది.

సోహరబ్ దేశాయ్ తన స్నేహితుడి గురించి బాబాకి చెప్పాడు. అతను నా దగ్గరకే

వస్తాడులే, చింతించకు అని బాబా అభయం ఇచ్చారు. ఈ స్నేహితుని పేరు కైకోబాద్ ఫేరమ్ దస్తూర్. వయస్సు 38 ఏళ్ళు. నవసారి నివాసి. పార్సీ పురోహితుడు. దైవభక్తి ఎక్కువ. ఆత్మ స్వరూప సాధకుడు అన్న పేరుంది.

సోహరబ్ చెప్పగా చెప్పగా, మే 14న బాబా దర్శనానికి వచ్చాడు. బాబాతో ఒంటరిగా కాసేపు మాట్లాడాడు. మనస్సులో ప్రశ్నలు బాబా ముందుంచాడు. నమ్మకం నాలుగు రకాలుగా వుంటుందని బాబా చెప్పారతనికి. బ్రహ్మైక్య సిద్ధి కల్పిస్తానని మాట ఇచ్చారు. కైకోబాద్ మనస్సులో కృతజ్ఞతాభావంతో నిండిపోయింది. కైకోబాద్ కాలికి తగిలిన దెబ్బ బాబా దృష్టిలో పడింది. 'నన్ను చూడనీ' అంటూ ఆ దెబ్బని పరిశీలనగా చూశారు. ధునిలో బూడిద కాస్తంత దెబ్బ తగిలిన ప్రాంతంలో రాయమన్నారు. కొంత బూడిద చేతిలో పెట్టారు. ఆ రాత్రికి మెహెరాబాద్‌లోనే కైకోబాద్ పడుకున్నాడు. మర్నాడు నవసారికి వాపసు వెళ్ళాడు. అప్పటినుంచి బాబా సన్నిధికి తరుచు వస్తున్నాడు.

ఆ వేళ కైకోబాద్ వెంట సోహరబ్ మేనకోడలు కూడా వచ్చింది. మణి బెహెరం దేశాయ్ ఆ పిల్ల పేరు. వయస్సు 18 ఏళ్ళు. ఆమెకి మన్సారీ అని బాబా ముద్దుపేరు పెట్టారు. అదే మన్సారీకి తొలి బాబా దర్శనం. ఆ మొదటి దర్శనంతోనే, బాబాకి అంకితమైంది. అలా 1927 మే నెలలో ఇద్దరు కొత్త సర్కిల్ సభ్యులు బాబా పరిధిలోకి వచ్చారు. దరిమిలా బాబా అనుమతితో మెహెరాబాద్‌కి వచ్చి మండలిలో చేరారు. మన్సారీ 1938 నుంచి మండలిలో చేరింది. మరో ఆరేళ్ళకి అంటే 1944లో కైకోబాద్‌కి ఆ అదృష్టం దక్కింది.

క్వెట్టాలో రూసీ ఇరానీ వుండేవాడు. అతని చెల్లెలు ఖోర్షేద్ బాను పస్టాకియా. కరాచీలో నివసించేది. ఈ క్వెట్టా, కరాచీలు ఇప్పటి పాకిస్థాన్‌లో వున్నాయి. సింధురాష్ట్ర రాజధాని కరాచీ. బెలూచిస్థాన్ రాష్ట్ర రాజధాని క్వెట్టా. ఈ రెండు నగరాలు ప్రక్క ప్రక్కనే లేవు. అయినా ఆ దూరం బాబా కార్యక్రమాల తెలుసుకోడానికి అర్థం రాలేదు. ఖోర్షేద్ రూసిని అడిగి బాబా సంగతులు తెలుసుకొనేది. మే 15వ తేదీన మెహెరాబాద్‌కి వచ్చింది. ఎందుకనీ? ఆశ్రమంలో వుండటానికని. పిలామయి, కరాచీ కుర్రాళ్ళు కొంత మంది వెంట ఖుర్షేద్ వచ్చింది.

ఈ కరాచీ పిల్లల్లో బాబా మేనత్త బానూ మాసి, ఇద్దరు పిల్లలు కూడా వున్నారు. హోమి, మేర్వాన్ వాళ్ళ పేర్లు.

నా పిల్లలకి మెహెరాబాద్‌లో చదువు చెప్పించమని మేనల్లుడిని బానూ మాసి అడిగింది. బాబా సరేనన్నారు. అప్పటి నుండి పిల్లల్ని చూడాటానికి కరాచీ నుండి తరచు వస్తోంది.

మే 17వ తేదీన మెహెరాశ్రమ పాఠశాలకి సంబంధించి ఈ క్రింది తీర్మానం చేశారు.





"వివిధ కులాలు మతాలకి చెందిన పిల్లలు ఈ స్కూల్లో చేరారు. వాళ్ళందరికీ ఒకేభాషలో చదువు అవసరం. అన్ని క్లాసుల్లో సాధారణ ఇంగ్లీషు నేర్పుతారు. నాల్గవ తరగతి దాటాక ఇంగ్లీషులో బోధించడమవుతుంది. పర్షియన్, సంస్కృతం రెండో భాషగా చెప్తారు. గుజరాతీ, మరాఠీ, ఉర్దూల్లో నాల్గవ తరగతి వరకూ పాఠాలు చెప్తారు. (అప్పటి వరకూ పాఠాలు మరాఠీలోనే చెప్పేవారు. గుజరాతీ భాషని ఆవేళ్టి నుంచి చేర్చారు. పాద్రిని గుజరాతీ మాస్టరుగా వేశారు.)

ఆ వేళ బాబా రాహూరిలో పెళ్ళికి వెళ్ళారు. వెంట మండలివారు కొందరు వెళ్ళారు. రాహూరి యాత్ర కోసం ఆదీ .కె ఇరానీ ట్రక్కుని అద్దెకి తెచ్చాడు. ఆ ప్రయాణంలో బాబా చాలా అసహనంగా కనిపించారు. కాసేపు ట్రక్కు వెనకాల పడుకొన్నారు. కొంతదూరం వెళ్ళాక, క్యాబిన్‌కి మారి ఆదీ ప్రక్కనే కుర్చొన్నారు. రాహూరి చేరాక బాబా మూడ్ మారింది. అక్కడ బాబాని సాదరంగా ఆహ్వానించారు.

రాహూరి నగర్‌కి షిర్డీకి మధ్యవున్న వో పల్లెటూరు. ఇప్పుడు వో చిన్న పట్న వాసమయినా, అప్పటికి ఇంకా బాగా పల్లెటూరే ఆవూరు. ఆ సాయంత్రం చీకటిపడ్డాక, ఆకాశంలో నక్షత్రాల పందిరి కట్టినట్లు వుంటే, తన కోసం వేసిన ప్రత్యేక పడక కుర్చీలో బాబా ఆసీనులయ్యారు. ఆకాశం మిణుమిణుకుమంటున్న నక్షత్రాలని చూపిస్తూ బాబా వో మాట అన్నారు. భువనాలు ఎన్నో ఎన్నెన్నో. అలా దూరంగా మెరుస్తున్న చుక్కలా కనిపిస్తున్న ప్రతి నక్షత్రం ఒక లోకం కాదు. ఆ ప్రతి నక్షత్రం వో ప్రచండ సూర్యగ్రహం. వాటి చుట్టూ మన భూమి వంటి ఎన్నో గ్రహాలు తిరుగుతున్నాయి. అలా ప్రతినక్షత్రం వో సౌర్యమండలం, అని పేర్కొన్నారు.

రాహూరీలో ధాకే బావమరిది వుంటున్నాడు. అతని ఇంటికి కూడా వెళ్ళి, రాత్రి పదకొండుకల్లా అందరూ మెహెరాబాద్‌కి వాపసు వచ్చారు. స్కూలు ఆఫీసులో బాబా కాసేపు విశ్రాంతి తీసుకొన్నారు. మండలి వారిని పడుకోమని చెప్పారు. వారు సరే బాబా అంటూ తమ బసకి వెళ్ళారు. అప్పుడు బాబా వంటగదికి వెళ్ళారు. మర్నాడు ఉపాసినీ జన్మదిన వేడుకలకి వచ్చేవారికి విందు ఏర్పాట్లు చేయమని బాబా ఎప్పుడో ఆదేశించారు. మరి వంటకి చేసిన ఏర్పాట్లు ఎలా వున్నాయో? బాబా వంటగదిలోకి అడుగుపెట్టగానే, అక్కడ పనిచేస్తున్న వారంతా ఆశ్చర్యపోయారు. వాళ్ళ పనితీరు చూశారు. బాగా చేస్తున్నారని బాబా మెచ్చుకొన్నారు. హమ్మయ్య అని వాళ్ళు వూపిరి తీసుకొన్నారు. బాబా అక్కడి నుంచి తన గదికి వెళ్ళారు.

బాగా ప్రొద్దు పోయాక నిద్రపోయినా, అందరూ ఐదు గంటలకల్లా లేచారు. ఉపాసినీ మహారాజ్ 57వ జన్మదిన వేడుకలో పాల్గొన్నారు. ధునికి దగ్గరగా స్నానాలగది ఏర్పాటు చేశారు. ఆ గదిని అందంగా అలంకరించారు. స్నానం అయ్యాక, కొత్త సాద్రా ధరించారు. రుస్తుం వెంటనే బాబాని తన భుజాల పైకి ఎత్తుకొని హర్షధ్వానాల మధ్య,

పందిరి క్రింద దివానులో కూర్చోపెట్టారు. బాబాకి ఆరతి పట్టారు. పూజ చేశారు పూలమాలలతో, పూలతో ముంచెత్తారు. సన్నాయివాయిద్యాల హోరు వో ప్రక్కని మిన్నంటుతోంది. అందరికీ విందు భోజనం పెట్టమని బాబా సంజ్ఞ చేశారు. సాయంత్రం వరకు వడ్డన జరుగుతూనేవుంది.

ఆ వేళ సుమారు నాలుగువేల మంది ఉపాసినీ జన్మదినవేడుకల్లో పాల్గొని విందు భోజనం చేశారు.

భావూ సాహెబ్ వంజరి భక్తి గీతాలు పాడాడు. భజన చేశాడు. సుమారు గంటన్నరసేపు, నాలుగు నుంచి ఐదున్నరవరకూ భావూసాహెబ్ పాటలు పాడాడు. అంగల్ ప్లీడరు ఆధ్యాత్మికోపన్యాసం చేశాడు. బాబాని పల్లకీలో కూర్చోబెట్టి కొండమీదకి వూరేగింపు కదిలింది. కొండపైన పూజ, ఆరతి అయ్యాక అందరూ క్రిందకి తిరిగివచ్చారు. గుల్మాయి భర్త ఖాన్ సాహెబ్ కూడా ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ఆవాళ మధ్యాహ్నం వో గమ్మత్తు జరిగింది. విందు భోజనం వడ్డన చేస్తున్న సమయంలో వో కుర్రాడు స్కూలుకివచ్చాడు. దయనీయంగా కనిపించాడు. వొళ్ళు దుమ్ము కొట్టుకునుంది. బట్టలు చిరిగి పోయినాయి. తిండి తిని ఎన్నిరోజులో అయినట్లున్నాడు. ఒక్క మాటలో చెప్పాలంటే, బిచ్చగాడిలా వున్నాడు. నీది ఏవూరు, నీ పేరేమిటి అని అడిగితే తానొక పార్శీ వాడిననీ, పూనానుంచి వచ్చాననీ చెప్పాడు. బుర్జోర్ సర్కారీ తనపేరని చెప్పాడు.

వెంటనే బుర్జోర్‌ని బాబా సన్నిధికి తీసుకువెళ్ళారు. 'ఏమయింది? ఎక్కడి నుంచి వచ్చావు? నీ బాధ ఏమిటి? చెప్పు", అని బాబా అడిగారు. ఏడుపు లంకించుకొన్నాడు. కాస్సేపు వోదార్చాక, చల్లగా చెప్పాడు. నాకెవరూ లేరన్నాడు. తలదాచుకోను గూడు లేదని చెప్పారు. జేబులో పదిపైసలు లేవన్నాడు. నా బంధువులు నన్ను రాచిరంపానపెట్టారు. వదిలేశారు, అని చెప్తూ మళ్ళీ కంటతడి పెట్టాడు.

ఈ కుర్రాడిని పూనా నుంచి వచ్చిన బాబూ సైకిల్‌వాలా గుర్తుపట్టాడు. సైలర్ మామ వీడికి సహాయం చేశాడు. ఏదో నౌకరీలో పెట్టాడు అని చెప్పాడు.

"నిజమేనా", అని బాబా నిలదీశారు. బుర్జోర్ నీళ్ళునమిలాడు. నిజం వొప్పుకొన్నాడు. "పూనాలో నేను పని చేస్తున్నచోట దొంగతనం చేశాను. పట్టుకొంటారని భయపడి పారిపోయి వచ్చాను", అని అసలు సంగతి బయటపెట్టాడు.

ఐతే వో పని చేయి అంటూ బాబా వో సలహా ఇచ్చారు. "నువ్వు తిరిగి పూనాకి వెళ్ళు. నీ యజమానిని కలిసి, జరిగింది జరిగనట్లు ఏదీ దాచకుండా చెప్పేయి. క్షమించమని అడుగు", అని హితువు పలికారు.

ఈ మాటలు వింటూనే బుర్జోర్ ఏడుపు మొహం పెట్టాడు. అమ్మో! ఇంకేమైనా వుందా? నా భరతం పట్టరూ అంటూ ఏడుపు అందుకొన్నాడు.





బాబా సముదాయించారు.

'ఈ కుర్రాడ్ని తీసుకువెళ్ళి, స్నానం చేయించండి. కొత్త బట్టలు ఇవ్వండి అని బాబా మండలివారికి పురమాయించారు. ఇక్కడి మెహెరాబాద్‌లో వుండనీయమన్నారు.

అబ్దుల్లా జాఫరు (ఇతను ఉపాసిన జన్మదిన వేడుకల్లో పాల్గొనే నిమిత్తం మెహెరాబాద్‌కి వచ్చాడు) బాబా వో పని చెప్పారు. "బుర్జోర్ గురించి పూనాలో వాకబుచేయి. సైలర్ మామతో కలిసి బుర్జోర్ యజమానితో మాట్లాడు అసలు ఏం జరిగిందీ తెలుసుకో", అన్నారు.

మూడు రోజుల తర్వాత పూనా నుంచి ఉత్తరం వచ్చింది. బుర్జార్ దొంగతనాలు, గురించి సవిస్తరంగా రాశారు. వీడిని పూనా పంపండి. పోలీసులకి అప్పగిస్తాం, అని ఆ లేఖలో వ్రాశారు.

పట్టుబడిన దొంగ తన తప్పు వొప్పుకొన్నాడు. నన్ను కాపాడండి. నన్ను ఇక్కడే మెహెరాబాద్‌లో వుండనీయండి అని ప్రాధేయపడ్డాడు.

'సరే, ఇక్కడే వుండు', అని బాబా అభయం ఇచ్చారు. తప్పులు క్షమించారు.

ఐతే, గట్టి వార్నింగ్ ఇచ్చారు. "కలలోనైనా సరే దొంగతనం చేయకు. ఎక్కడైనా ఎవర్నుంచైనా, నీ తప్పులు దాచిపెట్టగలవేమోకానీ నా దగ్గర నీ పప్పులు ఉడకవు. మళ్ళీ దొంగతనం చేసి పారిపోదామను కొంటున్నావే? అలా ఇంకెక్కడైనా చేయగలవేమో? ఇక్కడ ఆ ఎత్తులు చెల్లవు. నువ్వు ఎక్కడ దాక్కునా, పాతాళంలో తల దాచుకొన్నా సరే, నేను వలవేసి చేపల్ని పట్టినట్లు, నీ ముక్కుకి తాడు వేసి లాగుకువస్తాను. నా కళ్ళకి కనబడని ప్రదేశం లేదు. ఏదైనా తప్పు చేశావో వెంటనే కుంటివాడివి అయిపోతావ్ జాగ్రత్త!

బాబా మాటలకి బుర్జోర్ గజగజ వణికిపోయాడు. మాట ప్రకారం నడుచుకొంటా బాబా అన్నాడు. నీ ఆన దాటనని చెప్పాడు.

బాబా ఇంకా గట్టి పాఠం చెప్పాలనుకొన్నారేమో, ఏమో మరి, 'బాల్ శాస్తి' కథ వినమన్నారు. బుద్ధిగా వుండు, అని హెచ్చరించారు.

ఆ కథని మండలి వారు చెప్పారాకుర్రాడికి. బాబా సేవకుడు బాల్, వాడిని మండలి వదిలి వెళ్ళవద్దని బాబా చాలా గట్టిగా చెప్పారు. ఐనా సరే వాడు బాబా మాటలు పెడ చెవినిపెట్టాడు. రుస్తుం గ్యారేజిలో పనికి కూడా కుదిరాడు. నాలుగు అయిదు రోజులు బాగానే గడిచాయి. వో రోజున టిన్ను రేకుపైన పడ్డాడు. వొళ్ళు బాగా కోసుకుపోయింది. ఎంత రక్తం పోయిందో. అంత రక్తం పోతే బతకటం మాటలా ఏమన్నానా! బాల్ బ్రతికాడనుకోండి చివరకి. ఎలాగైతేనేం, బాల్‌కి జరిగిన శాస్తి విని బుర్జోర్ మరింత బెంబేలు పడిపోయాడు. 'అబ్బే' నేనెప్పటికీ బాబా మాట జవదాటనని 'వొట్టువేశాడు.

**బాబా జీవితం కథ**

బాబా జీవిత కథని ఛాన్జీ వ్రాస్తున్నాడు. బాబా అనుమతి తీసుకొని రచనకి శ్రీకారం చుట్టాడు. బాబా అడపా దడపా చెప్తున్న ఉపదేశాలు కొన్నింటిని పుస్తకంలో వ్రాస్తామంటే, సరేనన్నారు. ఛాన్జీకి సహాయం చేయమని బైలీని ఆదేశించారు. అందుకని మే 18వ తేదీన అతను పూనా నుంచి పనికట్టుకువచ్చాడు. ఐతే వొక్క రోజే వున్నాడు. బాబా తొలిరోజుల నాటి విశేషాలు కొన్ని చెప్పాడు. అవి విన్న బాబా తలపింకించారు. నేను కూడా మరికొన్ని వివరాలు చెప్తానన్నారు. ఈ గ్రంధాన్ని నా తల్లిదండ్రులు- షెరియార్జీ, షిరీన్ మాయిలకి అంకితమివ్వమన్నారు. **(సశేషం)**

# నిర్యాణం

శ్రీ మలకపల్లి రాధాకృష్ణ శర్మ 24.6.2008 మంగళవారం రాత్రి ఒంటిగంట సమయంలో తుదిశ్వాస విడిచారని మలకపల్లి మెహెర్ కృష్ణ ఒక లేఖలో తెలిపారు.

# చింతపల్లిలో సహవాస్

శ్రీమతి పాలపర్తి కృష్ణవేణి, చింతపల్లి వాస్తవ్యులు, 2007 ఆగష్టు 4న బాబాలో ఐక్యమయ్యారు. శ్రీమతి కృష్ణవేణిగారి ప్రథమ వర్ధంతిని 28.7.2008న చింతపల్లిలో మెహెర్‌బాబా, ఆయన ప్రేమికులందరి సమక్షంలో ఘనంగా ఒక ప్రేమిక సహవాస్‌లా జరుపుకొనవలెనని నిశ్చయించినట్లు కార్యదర్శి చింతపల్లి సెంటర్ శ్రీ పాలపర్తి శ్రీరామమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. బాబా ప్రేమికులందరు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన కోరారు. నిత్యం, మెహెరుని నామం జపంతో తరించిన కృష్ణవేణమ్మ అవతారుని సేవలో విశేషంగా కృషిచేశారని, పలుమార్లు మెహెరాబాద్, మెహెరాజాద్‌లను సందర్శించారని ఆయన అన్నారు.

# సంతాపం

మే, జూన్ నెలలలో ఆకస్మికంగా మరణించిన శ్రీ కె.కె.రామక్రిష్ణన్, శ్రీ చంద్రమౌళీశ్వరరావు, శ్రీ తోట పద్మనాభరావుల ఆత్మశాంతి కలగాలని గోదావరిఖని సెంటర్ ప్రేమికులు కొద్దిసేపు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారని స్థానిక సెంటర్ కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు.





**మా మాటలు**

# మెహెర్ ప్రేమికుల మెగాడైరీ

మెహెర్‌ప్రేమికుల ఆంధ్రా మోగాడైరీ, మెహెర్ ప్రేమికుల భారత్ మెగాడైరీ తయ్యారుచేయాలని సంకల్పించడమైందని శ్రీ బి.క్రిష్ణయ్య అన్నారు. కావున ప్రేమికులు దయతో తమ పూర్తి చిరునామాలను పోస్టుకార్డు ద్వారా రాసి పంపవల్సిందని, ఆయా జిల్లా సెంటర్ల అధ్యక్షులు ఈ విషయమై ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని ఆయన కోరారు.

# సంతాపం

సోదరులు ఎం.ఆర్.కె.శర్మగారు, 26.6.2008న ఉదయం బాబాలో ఐక్యమైనట్లు తెలిసింది. శర్మగారు స్థానిక ఐ.ఐ.టి. (ప్రిన్సిపాల్‌గాను, ఆర్.కె.టుటోరియల్ కాలేజి వ్యవస్థాపకునిగా విశాఖ మెహెరుబాబా కేంద్ర అధ్యక్షునిగా, సేవలను అందించిన ధన్యజీవి. బాబా సాహిత్యాని చక్కని అవగాహన చేసుకున్నారాయన. ఆయన కుటుంబీకులకు బాబా ప్రేమికుల ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాం. *- త్రినాథ రథో*

# ఖమ్మం

అవతార్ మెహెర్‌బాబా ఖమ్మం సెంటరు ట్రస్టు ఈ క్రింది సభ్యులతో ప్రారంభించడమైందని శ్రీరామచంద్రయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

1. ఛైర్మన్ : ఆర్. రామచంద్రయ్య, 2) వైస్ ఛైర్మన్ I : ఎల్. వెంకయ్య, 3) వైస్ ఛైర్మన్ II : ఎమ్.జె.మోహనరావు, 4) కార్యదర్శి: ఎన్.రామన్న 5) ఉప కార్యదర్శి I :శ్రీమతి ఆర్.ఉమాదేవి, 6) ఉపకార్యదర్శి II : ఎమ్. సింహారెడ్డి, 7) కోశాధికారి: ఎస్.వి. కన్నయ్య. ట్రస్టుమెంబర్లు : 8) వి. కోటేశ్వరరావు, 9) జి. గోపాలరావు 10, ఎం.బి.వి.ఐ.ఆర్ శర్మ (గౌరవాధ్యక్షులు), 11) ఎ.ఝాన్సి, 12) ఆర్. నిర్మల, 13) డి.భద్రయ్య

# జి. సింగడాం

జి.సింగడాం సెంటర్ ప్రథమ వార్షికోత్సవం 29.6.2008న ఘనంగా అతివైభవంగా జరిగినది. ఈ సహవాస్ కార్యక్రమమునకు ముఖ్యవక్తగా జి.సుబ్బలక్ష్మి (విజయవాడ) బాబా సందేశములను ఎంతో ఆసక్తికరంగా వివరించారు. విశాఖ, విజయనగరం శ్రీకాకుళం జిల్లా నుండేగాక భువనేశ్వర్, హైదరాబాద్, రాజమండ్రి ప్రేమికులు పెద్దసంఖ్యలో పాల్గొని కార్యక్రమము జయప్రదం చేసారని డి.ఆర్.కె. గోపాలరావ్ తెలిపారు.

# బాటసారులు

మరునాటి ఉదయము అతను ప్రశాంతముగ తన గదిలోకి జేరెను. అప్పుడు బాబా ఈ విధముగ విశదీకరించిరి. చట్టిబాబాకు ఫ్రాన్సుతో ఆధ్యాత్మికంగా సంబంధము నెలకొని వుండినదనియు, ఆనాటి గడ్డు రోజులలో ఫ్రాన్సు దేశమును ముంచివేయు ప్రళయ దుర్ఘటనల గురించి ఆవరించిన నిరాశ నిస్పృహలతో నాతడు అలమటించెననియు చెప్పిరి. జూన్ 5వ తేదీ నుండి ఫ్రాన్సు సేనలు పరాజయము పొంది, తరువాతి ఎనిమిది దినములకు అనగా జూన్ 13వ తేదీనాటికి జర్మనులు పారిస్‌లో ప్రవేశించిన విషయము చదువరులు గమనించదగ్గది.

1931 జూలైలో బాబా వారి బృందముతో రాంచీకి పయనమై వెళ్ళునప్పుడు చట్టిబాబా కూడ వారితో వెడలెను. ఇప్పటినుండి తుదిసారి నాగపట్టణమునకు వెళ్ళు పర్యంతము చట్టిబాబా, బాబాతో నొక్కరుగ కలిసి మెలసి, భారత సింహళ పర్యటనలో పాల్గొనెను. ఒక ఊరి నుండి మరొక ఊరునకు చేసెడి ప్రయాణము సాహసముతో కూడినదై యుండెడిది. ఎందువల్లననగా చట్టిబాబా ప్రతి తడవ ఇంచుమించు ఒకటి రెండు పర్యాయములు తప్పించుకొని పోవయత్నములు చేసెడివాడు. అతనికై నిర్దేశించిన గదిలో నాతని నుంచుటకు కష్టసాధ్యమయ్యెడిది.

రాంచీలో బృందము మూటముల్లెతో మకామునకు చేరుకొని ఎవరి గదులలో వారి స్థిరపడుటకు నిమగ్నులగుసమయములో ఆ అదను చూచుకొని చట్టిబాబా పసిపాపవలె ప్రవర్తించెను. పడుకోటానికి మారాము చేసేవాడు. ఏడ్చేవాడు. ఇక్కడకు అక్కడకు తిరుగాడెడివాడు. బాబా అతనికై నిర్దేశించిన గదిలో నాతనిని పుంచుటకు నెమ్మదిగ బుజ్జగించుచు చేసెడి విశ్వప్రయత్నములకు లొంగెడివాడు కాదు. ఈ విధముగ ఒకటి రెండు గంటల సేపు చికాకు కలిగించి ఎట్టకేలకు అలసిన అల్లరి పిల్లవానిని అదుపులో పెట్టిన విధముగ తనంతటతాను తన గదిలోకి చేరుటకు అంగీకరించెను.

రాంచీలో యధావిధిగ కార్యకలాపములు కొనసాగెను. కాని బాబా యెంత ప్రయత్నించినను చట్టిబాబా చికాకుగానుండి తనకు అనేక కష్టములు సంప్రాప్తించి పని చెప్పుచుండును. మస్తుల గురించి ఇతరులకు ఏ విషయాలు సాధారణంగా ఎప్పుడూ ఏమీ చెప్పనటువంటి బాబా రాంచీలో ఒకనాడు మండలి వారితో చట్టిబాబాను గురించి చెప్పుచూ యావత్ప్రపంచములో చట్టిబాబాకు సరియైనవారు వేరొకరు లేరనియు, తన కృషిలో అతను అమూల్యమైన సహాయము జేసెననియు పేర్కొనిరి.

ఈ మహావ్యక్తి యొక్క చిత్తవృత్తులు అసాధారణముగ నుండెడివి. ప్రశాంత తేజోమయ వికాసము నుండి, ఏ విధమైన కోపకారణము లేకయే పోరాట ప్రవృత్తికి మారుచుండెడివి





ఇతను పసిబాలునివలె నుండెడివాడు. అత్యంత స్వల్ప కారణములకే మార్పు చెందెడివాడు. అయితే అతనిలో మనోహరమైన వశీకరణముచే అందరి ప్రేమను చూరగొనెడివాడు. తదితర ముఖ్యమస్తులకు వారికిగల మనోజ్ఞత, ఒక విధమగు ఇష్టమగు గుణము వారిని ఆకర్షణీయుల జేసినదిగాని ఇతనివలె అందరి హృదయములనుండి ప్రేమను పొందినవారు వేరొక్కరు లేరు. ఈ విధముగ నాతడు అద్వితీయుడు. బాబానుండి వేరువడిన చాలా సంవత్సరముల తరువాత ఇప్పటికి మండలివారు. బాబాకూడా అప్పుడప్పుడు అతని హావభావముల గురించి ముఖ్యముగ అందరి మనస్సులను దోచుకొనెడి అతని అహ్లాదకరమైన దరహాసమును గురించి ఆనందముగ తలచుకొనుచునే యుందురు. చట్టిబాబా పరిపూర్ణ జలాలి మస్తు అనియు, జలాలియొక్క చిహ్నములు గలవాడనియు, ఆరవ భూమికకు చెందు గొప్ప మస్తు ఆనియు బాబా చెప్పిరి.

రాంచిలో తనకు ఏమీ సరిపోలేదనీ మెహెరాబాద్ తిరిగివెళ్ళినచో సుఖముగా నుండునని చట్టిబాబా చెప్పెడి మాటలవలన తెలియుచుండును. కాని మెహెరాబాదుకు ఆయనను తీసికొనిపోవుటకు వారిని పెట్టిన కష్టములనుబట్టి ఆది సరియయిన అభిప్రాయంకాదని తేలిపోవుచున్నది. ఎంతో చింతాక్రాంతుడై యున్నట్లుండుట తన ఆధ్యాత్మిక కార్యములకు బాబాతోకూడి తాను గావించెడి కార్యములకు సంబందించియుండునని భావింపవలయును. మెహెరాబాదుకు తిరుగుప్రయాణమునకై చట్టిబాబాను, ఇతరమస్తులను రాంచీ ఆశ్రమమునుండి రైలుస్టేషన్‌కు 60 మైళ్ళు బస్సులో తీసికొని వెళ్ళవలసివచ్చినా అంతకష్టమేమీ కలుగలేదు. కలకత్తా బొంబాయి రైలుమార్గములో ఉన్న రాంచి స్టేషన్ అంత ప్రాముఖ్యమైనదికాదు. ఆ చీకట్లో 20 నిముషములకాలములో వీరందరికీ రైలులో చోటుచూసి ఎక్కించుట, వారివారి సామానులన్నియు రైలులో చేర్పించుట జరిపించవలసివచ్చినది. దీని కంతకూ తోడు ఈ కష్టం చాలన్నట్లు, అసాధ్యుడైన చట్టిబాబా రైలెక్కుటకు నిరాకరించి ప్లాటుఫారంమీద చతికిలబడి వీపు రైలుకేసిపెట్టి కళ్ళనీళ్ళు పెట్టు కొనుచూ దుప్పటి తలపై ముసుగు వేసుకొని కూర్చొనెను. మండలిలో వారనేకులు ఆయనకు చెప్పి రైలెక్కిద్దామని ప్రత్యేకముగాను అందరూ కలిసీకూడా ప్రయత్నం చేసిరి. కాని అతడు ససేమిరా ఎక్కనని భీష్మించుకొనెను. 20 నిమిషముల కాలము మాకు క్షణంలా గడిచిపోయెను. గార్డు ఈలవేయుట మాకు వినిపించెను. అతని ఆకుపచ్చ లాంతరు ఆడించుటకూడా చూచితిమి. రైలు నెమ్మదిగా ఠీవిగా కదలి వేగం అందుకుని స్టేషన్ నుండి బయలుదేరెను. బైదుల్, కొత్వాల్, నేను తక్షణం నిశ్చయించుకొని మా సామాను రైలులోనే మిగిలిన మా వారితో వదలివేసి చట్టిబాబాతో దిగబడిపోయినాము. రైలు వెనుకవున్న ఎఱ్ఱదీపము దూరమగుచుండగా ఫ్లాట్ ఫారంమీద కూర్చొని ఉండెను. చిన్నపిల్లవాడు తన నిరాశను దుఖమును వ్యక్తము చేయుటకు ఏడ్చునట్లు చట్టిబాబా విలపించుచుండెను. ఆ పెద్దమనిషిని చూచునప్పుడు ఆతని శోకము మా ముగ్గురను కదల్చివైచెను.

***(సశేషం)***

# మెహెర్‌బాబా శతకము

- సామల రాజమల్లయ్య (సిరిసిల్ల)

సీ॥ మా యెదలందుండి మాకగుపడరావు
ఇది యేమి చిత్తమో ఎరుగలేము
కురిపించు చుందువు కోరిన తోడనే
నీ ప్రేమికులపైన నీదు ప్రేమ
మౌనముగా నుండి మా మది దోచెడు
ఐంద్రజాలికుడవీవయ్య మెహెరు!
మా జన్మ హేతువున్ మరచిన మాకు నిన్
గుర్తింప జేసిన గురుడనీవు
ఇంతటి దయాళువీవని యెరుగనైతి
చింతలన్నియు బాసె నీ చెంత జేర
మధురమంజుల మోహన! మౌనభాష!
స్నిగ్ధ ధరహాస! మెహెరుబా! చిద్విలాస!

సీ॥ జనులంత నీ నామ జపమును జేయగా
మేల్కొన కుందురా? మెహెరుబాబ!
వినినంత నీ బోధ వీడక నుందునా?
మతమౌఢ్యమది మమ్ముమౌనరూప!
కనినంత నీరూపు కలుగక నుందునా?
మోక్షంబు మాకిప్డు మోహనాంగ!
ఇసుమంత నీ ప్రేమ ప్రసరింప మాపైన
భవరోగముండునా? భక్తలోల!
ఇట్టి వాడవు నీవని పట్టు కొంటే
నీదు కొంగును గట్టిగా నేడు బాబ!
మధురమంజుల మోహన! మౌనభాష!
స్నిగ్ధ ధరహాస! మెహెరుబా! చిద్విలాస!

–సశేషం





# జీవిత సభ్యత్వం

## 2008 జూన్–జూలై నెలలో పంపిన వారి వివరాలు

| నెం. | తేది | పేరు, ప్రాంతము | చెల్లించిన సొమ్ము |
|---|---|---|---|
| 1. | 00.07.2008 | గన్నమాని నరేంద్ర, చేబ్రోలు, ప.గో.జి | రు. 500.00 |
| 2. | 00.07.2008 | కె.అంజయ్య, హైదరాబాద్ | రు. 1000.00 |
| 3. | 00.07.2008 | సి. తారకేశ్వరరావ్, భువనేశ్వర్, ఒరిస్సా | రు. 500.00 |
| 4. | 00.07.2008 | ఆర్. వెంకటేశ్వరరావ్, విశాఖ, | రు. 500.00 |
| 5. | 00.07.2008 | ఎన్. లింగం, దార్‌పల్లి, నిజామాబాద్ | రు. 100.00 |
| 6 | 00.07.2008 | చీమకుర్తి శివన్నారాయణ, నరసరావుపేట | రు. 400.00 |
| 7. | 00.07.2008 | బత్తుల సీతారామాంజనేయులు, నరసరావుపేట | రు. 500.00 |
| 8. | 00.07.2008 | పింగళి రామలక్ష్మి, బెంగళూరు. | రు. 1000.00 |
| 9. | 00.07.2008 | పి.ఎస్.ఎస్.వి.ఆర్.శర్మ, విశాఖ | రు. 1000.00 |
| 10 | 00.07.2008 | ఎన్. రాజాబాబు, జనగాం, గోదావరి ఖని | రు. 500.00 |
| 11. | 00.07.2008 | హనిమి రెడ్డి, వర్ని, నిజామాబాద్ | రు. 500.00 |
| 12 | 00.07.2008 | దేవశెట్టి సుబ్బారావ్, పిడుగురాళ్ళ | రు. 1000.00 |
| 13. | 00.07.2008 | పుచ్చకాయల వెంకటరావు, వర్ని | రు. 1000.00 |
| 14. | 00.07.2008 | కె.వి.ఆదిలక్ష్మి, గుంటూరు, | రు. 500.00 |
| 15 | 00.07.2008 | వి.బి.గీతా జయరాం, బెంగుళూరు | రు. 1000.00 |
| 16. | 00.07.2008 | పి. మెహెర్ ప్రశాంతి, హైదరాబాద్ | రు. 1000.00 |
| 17 | 00.07.2008 | చెట్టు రామక్రిష్ణరావు, విశాఖ | రు. 500.00 |
| 18 | 00.07.2008 | లింగా పిచ్చయ్య, ముటుకూరు | రు. 500.00 |
| 19 | 00.07.2008 | ఇంటూరి కోటేశ్వర రావు | రు. 500.00 |
| 20 | 00.07.2008 | శ్రీనిబాబా, చెన్నై | రు. 500.00 |
| 21 | 00.07.2008 | బి.వి. రమణ, పొందూరు, శ్రీకాకుళం | రు. 1000.00 |
| | | **మొత్తం** | **రు. 14000.00** |